KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...








Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :101 | మంగళవారం 11 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-


## మేము అప్పుడే ప్రపోస్ చేశాం..
# బీజేపీ అడ్డుకుంది



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్ , హరీష్ రావు పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్మీ డియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. దాసోజు శ్రవణ్‌ను గతంలోనే టీఆర్ఎస్ ప్రతిపాదించిందని.. 2023లో అప్పుడు బీజేపీ ఆపిందన్నారు. ఆయన గతంలో టీఆర్‌ను వీడకపోతే ఎప్పుడో ఎమ్మెల్సీ అయ్యేవారని అన్నారు. పట్టుబట్టి బీజేపీ ఆపిందని... ఇప్పుడు వారు ఆపినప్పటికీ దాసోజుకు బీఆర్ఎస్ అవకాశం ఇచ్చిందని మాజీ మంత్రి అన్నారు.

రేవంత్ రెడ్డిది ఢిల్లీలో ఏమీ నడుస్తలేదన్నారు. సాక్షాత్తు రాహుల్ గాంధీ గుజరాత్‌లో రేవంత్‌ను ఉద్దేశించి తమ పార్టీలో బీజేపీకి కోవర్టులు ఉన్నారని అన్నారన్నారు. రేవంత్ జుట్టు ఢిల్లీలో ఉందని.. ఆయన స్థానంలో ఎవరు ఉన్నా అదే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్ట్రాంగ్ లీడర్లను బీజేపీ, కాంగ్రెస్ ఎదగనివ్వదని విమర్శించారు. ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ లేదన్నారు.

## పూర్తిచేసేందుకు కట్టుబడి ఉన్నాం..
### డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్



ప్రాధాన్యత క్రమంలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి.. వాటిని పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో సాగునీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ ప్రీ బడ్జెట్ సమావేశంలో వారు పలు అంశాలపై చర్చించారు. ఎస్ఎల్‌బీసీని ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని, ఏఎంఆర్‌పీలో ఐదో పంపు ఏర్పాటు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు పూర్తిగా స్టడీ చేసి.. గోదావరి నీటితో పాలేరు రిజర్వాయర్‌ను పరిపుష్టం చేసే పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

## అసెంబ్లీ సమావేశాలకు
### సమాచారంతో సిద్ధంగా ఉండండి : సీఎస్ శాంతి కుమారి



అసెంబ్లీ సమావేశాలకు పూర్తి సమాచారం అధికారులందరు సిద్దంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. ఈ నెల 12 నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తూ, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు.

# కేసీఆర్ చెల్లని రూపాయి..
## కేటీఆర్ పిచ్చోడు ... సీఎం రేవంత్ ఫైర్



మాజీ సీఎం కేసీఆర్ చెల్లని రూపాయిలాంటోడని.. బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ ఓ పిచ్చొడని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ గురించి మాట్లాడటం టైం వేస్ట్ అంటూ సీఎం వ్యాఖ్యానించారు. తండ్రికొడుకులు ఇద్దరికి బలుపు తప్ప ఏమీ లేదని మండిపడ్డారు.

**ఇలాంటి వారిని ఎక్కడా చూడలేదు..**

స్పైడర్ సినిమాలో సూర్య అనే విలన్ లా కేసీఆర్, కేటీఆర్, హరీష్ ల తీరు ఉందని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆ సినిమాలో సూర్యాలాగానే తెలంగాణలో ఎవరైనా చనిపోతే తీన్ మార్ వేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇలాంటి వారిని నేను ఎక్కడా చూడలేదు. మేడిగడ్డ లేకుండానే దేశంలో ఎక్కువ వరి పండించాం. చేసిన తప్పులు, అప్పులను ఎన్ని రోజులు కప్పి పుచ్చుతారు. జగన్ ను ప్రగతిభవన్ కు పిలిచి రాయలసీమ లిఫ్ట్ కి అనుమతి ఇచ్చింది కేసీఆర్ కాదా..?. కేసీఆర్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఏపీతో తలనొప్పి వచ్చేది కాదు. కాళేశ్వరంకు లక్ష కోట్లు పెట్టాడు. కట్టుడు కూల్చుడు అయ్యింది. కేసీఆర్ కుటుంబానికి అంత బరితెగింపు ఎందుకో..?' అని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

'రిజల్ట్ కు.. రిజర్వేషన్ కు సంబంధం లేదు. మందకృష్ణ అంటే నాకు గౌరవం ఉంది. కానీ బీజేపీ నేతల మాదిరిగా మాట్లాడితే ఎలా..? ఏపీలో వర్గీకరణ అమలు చేయలేదు. అందుకు మాదిగలకు న్యాయం జరిగిందా..?. నేను వర్గీకరణ చేశా.. కాబట్టి అన్యాయం జరిగిందా..? ' అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

# ఇది కాలం తెచ్చిన కరువు కాదు..
## రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు
### : హరీశ్‌రావు



ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డికి పాలన చేతకాక ప్రకృతిపై, ప్రతిపక్షాలపై నిందలు వేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఎండల వల్ల పంటలు ఎండిపోతుంటే కేసీఆర్, హరీశ్‌రావు సంతోషపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు.

# అనర్హులు అని తేలితే
## నిర్మాణంలో ఉన్నా రద్దు చేస్తాం..
### మంత్రి పొంగులేటి హెచ్చరిక



జనవరి మూడో వారంలో నిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జనవరి 26న లబ్ధిదారులను ఎంపిక చేసిన 562 గ్రామాల్లో ఎదురైన పరిస్థితులు, మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని ఎంపిక ప్రక్రియ చేపట్టాలని సూచించారు. నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.


## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన వల్లే ఓడిపోయాం...
### సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ నామినేషన్ వేసిన సమయంలో మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. కేటీఆర్ చేసిన కామెంట్లపై.. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. సోమవారం సీఎల్పీలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి.. కీలక విషయాలు ప్రస్తావించారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరని.. కేసులకు భయపడితే అసలు నేరాలే చేయరని చెప్పుకొచ్చారు. అసలు కేటీఆర్ గురించి మాట్లాడటమే వేస్ట్ అంటూ రేవంత్ రెడ్డి కొట్టిపారేశారు.


2 లో


## నేటిమాట

"నీతి వంతమైన మార్గంలో నడిచే వ్యక్తి, ఎప్పుడూ ఒంటరిగా ఉండడు."



-మహాత్మా గాంధీ

## ఏనాడూ ఇది కావాలని
## పార్టీని అడగలేదు: విజయశాంతి



ఒక ఆలోచన.. ముందుచూపుతో రాష్ట్ర ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ఎమ్మెల్సీ అభ్యర్థి విజయశాంతి అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేర్చుతుందని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. "నేను గతంలోనూ కాంగ్రెస్‌లో పనిచేశాను. కానీ, ఏనాడూ ఇది కావాలని పార్టీని అడగలేదు. పార్టీ హైకమాండ్ నాకు అవకాశం ఇచ్చినా.. నాకు వద్దు.. నేను ముందు పనిచేస్తా అని అన్నాను. గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేశాం.

# అసెంబ్లీ వేదికగా
## మీ బండారాన్ని బయటపెడతాం



మహిళా సంఘాల బ్యాంకు రుణాలకు ప్రజా ప్రభుత్వం వడ్డీలు చెల్లించడం లేదన్న మాజీ మంత్రి హరీష్ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. పరేడ్ గ్రౌండ్లో మహిళా సభ విజయవంతమైంది. అందుకే కడుపు మంటతో కళ్ళల్లో నిప్పులు పోసుకొని హరీష్ రావు అబద్ధాలు వల్లే వేస్తున్నారన్నారు. మీ ప్రభుత్వంలో మహిళలకు మీరేం చేయలేదని విషయం మహిళలందరికీ తెలుసు అని, వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదు. మహిళలు అప్పుల పాలవుతున్నారు.. ఆగం అవుతున్నారని హరీష్ రావు ఇప్పుడు మోసలి కన్నీరు కారుస్తున్నారని ఆమె మండిపడ్డారు.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



## మేము అప్పుడే ప్రపోస్ చేశాం.. బీజేపీ అడ్డుకుంది

**మొదటి పేజీ తరువాయి**

రేవంత్ రెడ్డికి అంత ఉంటే ముందు కేబినెట్ విస్తరణ చేసేవారన్నారు. 39 సార్లు ఢిల్లీకి ఫ్లైట్ ఎక్కడం దిగడం తప్ప చేసింది ఏం లేదని విమర్శలు గుప్పించారు.

భారీ కుంభకోణం...

రేవంత్ రెడ్డి చుట్టూ నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉన్నారని కామెంట్స్ చేశారు. వారి సహకారంతో డబ్బులు భారీగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. టీడీఆర్ పేరిట రేవంత్ రెడ్డి భారీ కుంభ కోణానికి తెర లేపబోతున్నారని.. వెంటనే దీనిమీద శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 1947 నుంచి దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ సీఎం ఇంత స్థాయిలో డబ్బులు సంపాదించడం తెలియదేమో అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీ పెరిగి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందన్నారు. ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి దివాళాకోరుతనం బయట పెట్టుకున్నారని మండిపడ్డారు.

కేసీఆర్ వస్తారు...

ఈ బడ్జెట్ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని అన్నారు. గవర్నర్ అడ్రెస్ కార్యక్రమంలో కూడా అటెండ్ అవుతారని తెలిపారు. రేవంత్ స్థాయికి తాము చాలన్నారు. 'ఒక లీడర్‌గా , మాజీ మంత్రిగా, కేసీఆర్ బిడ్డగా, ఆయన అభిమానిగా.. నా వ్యక్తిగత అభిప్రాయం మేరకు ఈ చిల్లర గాళ్ళ ముందుకు రావాల్సిన అవసరం లేదు. కేసీఆర్ వస్తారా లేదా అన్నది ఆయన వ్యక్తిగతం' అని చెప్పుకొచ్చారు.

త్వరలో ఉపఎన్నికలు..

త్వరలో తెలంగాణాలో పది ఉప ఎన్నికలు రాబోతున్నాయని సంచలన ప్రకటన చేశారు. తమకు ఈ మేరకు సమాచారం ఉందన్నారు. అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామన్నారు. బీజేపీ సోషల్ మీడియాలో ఎక్కువ.. సొసైటీలో తక్కువ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణాలో ఆర్ఆర్‌టాక్స్ నడుస్తోందన్న మోడీ ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిమీద మోడీకి ఎందుకు అంత ప్రేమ అని నిలదీశారు. కిషన్ రెడ్డి నిస్సహాయుడన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై తమ పార్టీ పునరాలోచనలో పడిందని

## ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు : హరీశ్‌రావు

ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డికి పాలన చేతకాక ప్రకృతిపై, ప్రతిపక్షాలపై నిందలు వేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఎండల వల్ల పంటలు ఎండిపోతుంటే కేసీఆర్, హరీశ్‌రావు సంతోషపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఎండలు కొట్టాయని.. కానీ ఆనాడు పంటలు ఎందుకు ఎండలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఈ రోజే ఎందుకు ఎండిపోతున్నాయని నిలదీశారు. కేసీఆర్ పాలనలో మండుటెండల్లో కూడా వాగులు, వంకలు, చెరువుల్లో నీళ్లు ఉండేవని.. ఒక్క ఎకరం కూడా ఎండకుండా పండిందని గుర్తుచేశారు. పాలన చేతగాక ప్రకృతిపై, ప్రతిపక్షాలపై నిందలు వేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని విమర్శించారు.

దేవాదుల ఓ అండ్ ఎం కాంట్రాక్టర్‌కు రూ.7వేల కోట్ల బిల్లులు చెల్లించకపోవడం వల్ల 33 రోజులపాటు పంపుల మోటర్లు ఆన్ చేయలేదని హరీశ్‌రావు తెలిపారు. 33 రోజులు దేవాదుల పంపుల మోటార్లు ఆన్ చేసి ఉంటే రిజర్వాయర్లు నిండేవని.. పొలాలకు నీళ్లు వచ్చేవని తెలిపారు. రేవంత్ రెడ్డి చేసిన తప్పును ప్రకృతి మీద మోపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నీళ్లు ఇవ్వద్దని మోటార్లకు అడ్డంగా హరీశ్ రావు, బీఆర్ఎస్ నాయకులు నిల్చున్నారా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు.

తాను 20-20 మ్యాచ్ ఆడుతున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని హరీశ్‌రావు తెలిపారు. ఫైనాన్స్‌లో బిల్లులు ఇవ్వాలంటే 20 శాతం కమీషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో భూములకు క్లియరెన్స్ ఇవ్వాలంటే 20 శాతం కమిషన్, మున్సిపల్ డిపార్ట్‌మెంట్‌లకు, గేటెడ్ కమ్యూనిటీలకు పర్మిషన్ ఇవ్వాలంటే 20 శాతం కమీషన్ అని ఇవ్వాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే వరంగల్ జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయని అన్నారు.

ఈసారి ప్రకృతి కనికరించిందని.. పోయినసారి కంటే సమృద్ధిగా వర్షాలు కురిశాయని పేర్కొన్నారు.

వేలాది టీఎంసీల నీళ్లు గోదావరిలో కలిశాయని చెప్పారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చుక్క చుక్కను ఒడిసిపట్టాడని.. రేవంత్ రెడ్డి ఏమో నీళ్లను వృథాగా వదిలిపెడుతున్నాడని విమర్శించారు. గోదావరిలో ప్రవాహం ప్రారంభమైందని తెలివగానే మోటర్లు ఆన్ చేసి రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు నింపి ఉండాల్సిందని హరీశ్‌రావు అన్నారు. సకాలంలో ఓ అండ్ ఎం పనులు పూర్తిచేసుకుని ఎండాకాలం కోసం నీళ్లు సిద్ధం చేసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు.

## తక్షణమే పరీక్షల ఫలితాల విడుదల ఆపండి : మందకృష్ణ మాదిగ డిమాండ్

తెలంగాణలో నేటి నుంచి వివిధ పరీక్షల ఫలితాలను టీజీపీఎస్సీ విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో నేడు గ్రూప్ 1 పరీక్షల ప్రొవిజనల్ మార్కుల లిస్టును విడుదల చేసింది. రేపు గ్రూప్ 2 పరీక్షల జనరల్ ర్యాంక్ కార్డులను విడుదల చేయనుంది. అయితే ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు అన్ని ఉద్యోగ పరీక్ష ఫలితాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ హైదరాబాద్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద సోమవారం జరిగిన రిలే నిరాహార దీక్షలకు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. గత నోటిఫికేషన్లకు వర్గీకరణ వర్తింపజేస్తామని గతంలో ఇచ్చిన మాటను సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ చట్టం రూపొందించారని తెలిపారు. ఆ చట్టంలో గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌కు వర్గీకరణ సూత్రం వర్తింపజేసేలా 4వ నిబంధనను పొందుపరిచారని చెప్పారు. ఆ చట్టాన్ని ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశీలించాలని సూచించారు. గతంలో ఇచ్చిన నోటిషికేషన్‌లో వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టడం సాధ్యం కాదని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. గతంలో చంద్రబాబు చూపెట్టిన నిజాయితీని రేవంత్‌రెడ్డి చూపెడితే ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌లో వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. వర్గీకరణ వ్యతిరేక తీర్పును వేగంగా అమలు చేశారని, వర్గీకరణ అమలు తీర్పును అమలు చేయడానికి కొర్రీలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. అప్పుడు కాంగ్రెస్, ఇప్పుడు కాంగ్రెస్సే అధికారంలో ఉందని గుర్తుచేశారు. ఓ వైపు ఎస్సీ వర్గీకరణ చట్టం వస్తుందని చెబుతూనే.. మరోవైపు చట్టం రాకముందే ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేయడం మాదిగలకు ద్రోహం చేయడమేనని అన్నారు. గ్రూప్ 1, 2, 3, హాస్టల్ వార్డెన్, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ తదితర అన్ని ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాదిగలకు చేస్తున్న అన్యాయాన్ని ఎదుర్కోవడానికి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు దీక్షలు కొనసాగుతున్నాయని తర్వాత శాంతియుతంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని అన్నారు. తహశీల్దార్, కలెక్టర్ కార్యాలయాల ముట్టడిలు చేపడతామని ఆయన తెలిపారు.

## కేసీఆర్ చెల్లని రూపాయి.. కేటీఆర్ పిచ్చోడు ... సీఎం రేవంత్ ఫైర్

**మొదటి పేజీ తరువాయి**

కేటీఆర్‌కు సీఎం స్ట్రాంగ్ కౌంటర్

టీడీఆర్ పేరుతో రూ.వేల కోట్లు కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి టీమ్ సిద్ధమవుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరని.. కేసులకు భయపడితే క్రైమ్ చేయరని సీఎం వ్యాఖ్యానించారు. అంతకుముందు, కేటీఆర్ టీడీఆర్ పేరుతో రూ.వేల కోట్లు కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి టీమ్ సన్నద్ధమవుతోందని బీఆర్ఎస్ మాజీమంత్రి కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ మహానగరం లో ఉన్న టీడీఆర్ మొత్తం షేర్లను కొంత మంది రేవంత్ రెడ్డి అనుచరులు కొంటున్నారని కామెంట్ చేశారు. త్వరలోనే FSI అమలు చేసి టీడీఆర్ లను అడ్డగోలు ధరకు అమ్మేందుకు కుట్ర జరుగుతోందని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు.

ఈ క్రమంలోనే కేటీఆర్ చేసిన కామెంట్స్‌పై సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరని.. కేసులకు భయపడితే క్రైమ్ చేయరని సీఎం వ్యాఖ్యానించారు. అందుకే కేటీఆర్ కు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. అసలు కేటీఆర్ గురించి మాట్లాడటం వేస్ట్ అని అన్నారు. కేంద్ర కిషన్ రెడ్డి రాష్ట్రానికి మెట్రో తానే తీసుకొచ్చానని చెప్పుకుంటున్నారని, ఆయన తెచ్చిన మెట్రో ఎక్కడుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణకు నిధులు తీసుకొస్తే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సన్మానం చేస్తామని అన్నారు.

కులగణన ప్రభావంతోనే బీసీలకు టికెట్లు

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం 39 సార్లు కాకపోతే 99 సార్లు ఢిల్లీకి వెళ్తానని తేల్చి చెప్పారు. ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి రాష్ట్రానికి కావల్సినవి తెచ్చుకుంటానని పేర్కొన్నారు. రాష్ట్రానికి కావాల్సిన అనేక అంశాలను పరిష్కరించుకొని వచ్చినట్లు చెప్పారు. కుల గణన ప్రభావంతోనే అన్ని పార్టీలు బీసీలకు టికెట్లు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## అసెంబ్లీ సమావేశాలకు సమాచారంతో సిద్ధంగా ఉండండి : సీఎస్ శాంతి కుమారి

**మొదటి పేజీ తరువాయి**

బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు.

తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సీఎస్? పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఎ.యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## పూర్తిచేసేందుకు కట్టుబడి ఉన్నాం.. డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్

**మొదటి పేజీ తరువాయి**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు పూర్తిగా స్టడీ చేసి.. గోదావరి నీటితో పాలేరు రిజర్వాయర్‌ను పరిపుష్టం చేసే పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. గోదావరి పరిధిలో బస్వాపూర్ మొదలు సింగూరు వరకు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఏదుల నుంచి వట్టెం-ఏదుల కాలువలు గుర్తు చేసుకోవాలని ఆదేశించారు.

డిండి ఎత్తిపోతల పథకం పరిధిలో చివరి దశకు చేరుకున్న ప్రాజెక్టులను పూర్తిచేయడంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో వివిధ ప్రాజెక్టుల కింద ఉన్న భూ సేకరణ, పాత ప్రాజెక్టుల నిర్వహణ, క్యాపిటల్ వర్క్స్‌పై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. సాగునీటి ప్రాజెక్టులను ఆధునికరించుకోవడం, కాలువలకు లైనింగ్ ద్వారా ప్రాజెక్టుల జీవితకాలం పెరుగుతుందని, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందని మంత్రులు తెలిపారు. పాత ప్రాజెక్టులను కాపాడుకునేందుకు మెయింటెనెన్స్ పనులు చేసుకుంటూనే, కేంద్ర నుంచి వివిధ పథకాల ద్వారా నిధులు రాబట్టేందుకు ఉన్న అవకాశాలను త్వరితగతిన పరిశీలించాలని తెలిపారు.

సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో భూ వివాదాల పరిష్కారానికి ప్రత్యేక లీగల్ టీం ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని మీడియం, మైనర్ ప్రాజెక్టుల గేట్ల పరమతులు పూర్తి చేయాలని ఆదేశించారు. గృహ జ్యోతి పథకం కింద 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, ఈ పథకం నిర్వహణలో ఇబ్బందులు తలెత్తకుండా పౌర సరఫరాల శాఖ, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, సాగునీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్య దాస్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఈఎన్సీ జనరల్ అనిల్, స్పెషల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఆర్అండ్ఆర్ కమిషనర్ విజయ్ కృష్ణారెడ్డి, ఓఅండ్ఎం ఈఎన్సీ విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంచలన తీర్పు.. ప్రణయ్ హత్య కేసులో ఆరుగురికి జీవితఖైదు, ఒకరికి ఉరి

నల్గొండ జిల్లా మిర్యాలగూడలో 2018లో చోటుచేసుకున్న ప్రణయ్ పరువు హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ సెషన్స్ కోర్టు బుధవారం సంచలన తీర్పు వెల్లడించింది. ఈ కేసులో ఏ-2 నిందితుడు శుభాష్ శర్మకు ఉరిశిక్ష, మిగతా ఆరుగురు నిందితులకు జీవిత ఖైదు విధించింది.




మిర్యాలగూడకు చెందిన అమృత, ప్రణయ్‌లు వారి పాఠశాల రోజుల నుంచే ప్రేమించుకుని 2018లో కులాంతర వివాహం చేసుకున్నారు. అయితే, తన కుమార్తె కులాంతర వివాహం చేసుకుందన్న కోపంతో, అమృత తండ్రి మారుతీరావు సుపారీ గ్యాంగ్‌ను ఏర్పాటు చేసి 2018 సెప్టెంబర్ 14న ప్రణయ్‌ను దారుణంగా హత్య చేయించాడు. అప్పట్లో ఈ హత్య రెండు తెలుగు రాష్ట్రాలలో పెద్ద దుమారం రేపింది.

ఇక ఈ హత్య ఘటనలో భాగంగా.. ప్రణయ్ తండ్రి బాలస్వామి ఫిర్యాదు మేరకు, మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు ఎనిమిది మందిపై 302, ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసు, ఆర్మ్స్ యాక్ట్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అప్పటి ఎస్పీ ఏవీ రంగనాథ్ పర్యవేక్షణలో పోలీసులు విచారణ చేపట్టి, 2019 జూన్ 12న 1600 పేజీల చార్జిషీట్ దాఖలు చేశారు. 5 సంవత్సరాల 9 నెలలపాటు సుదీర్ఘ విచారణ అనంతరం న్యాయస్థానం సాక్షులను, పోస్టుమార్టం రిపోర్టులను, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లను పరిశీలించి తుది తీర్పు వెలువరించింది. ఇక ఈ కేసు విచారణ కొనసాగుతున్న సమయంలోనే ప్రధాన నిందితుడు మారుతీరావు తీవ్ర డిప్రెషన్‌కు గురై, 2020 మార్చిలో ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన వల్లే ఓడిపోయాం... సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ నామినేషన్ వేసిన సమయంలో మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. కేటీఆర్ చేసిన కామెంట్లపై.. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. సోమవారం సీఎల్పీలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి.. కీలక విషయాలు ప్రస్తావించారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరని.. కేసులకు భయపడితే అసలు నేరాలే చేయరని చెప్పుకొచ్చారు. అసలు కేటీఆర్ గురించి మాట్లాడటమే వేస్ట్ అంటూ రేవంత్ రెడ్డి కొట్టిపారేశారు.

మరోవైపు.. ఇటీవల తెలంగాణలో జరిగిన రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ పార్టీ తన సిట్టింగ్ స్థానమైన కరీనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటును కోల్పోవడంపై స్పందించిన రేవంత్ రెడ్డి.. హరీష్ రావు వల్లే ఓడిపోయామంటూ చెప్పుకొచ్చారు. హరీష్ రావు పూర్తిగా బీజేపీకి లొంగిపోయారని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో దగ్గరుండి మరీ బీజేపీకి ఓట్లు వేయించారని కీలక ఆరోపణలు చేశారు. అందుకే కాంగ్రెస్ ఓడిపోయిందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

బీఆర్ఎస్ వాళ్లతో సంబంధం ఉండటం వల్లే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిర్వహించిన అన్ని పార్టీల ఎంపీల సమావేశానికి బీజేపీ రాలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీసీ కులగణనతో సామాజిక న్యాయం జరిగిందని.. తాము చేసిన కుల గణన వల్లే ఇవాళ అన్నీ పార్టీలు బీసీలకు ఎమ్మెల్సీ సీట్లు ఇచ్చాయని రేవంత్ చెప్పుకొచ్చారు.

మరోవైపు.. రాష్ట్రంలో రైతులు బాధ పడుతున్నారని తెలియగానే.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు.. ముగ్గురు కలిసి తీన్మార్ డాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ఎల్బీసీని పడావ్ పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని ఆరోపించారు. రాష్ట్రంలో కరువు వచ్చిందని జనాలను ఆందోళనకు గురిచేస్తున్నారని.. పండిన పంట నివేదిక చూసి మాట్లాడాలని సూచించారు. గతంలో రెండో పంట 35 లక్షల ఎకరాలు వేశారని.. కానీ ఇప్పుడు మొదటి సారి రాష్ట్రంలో 55 లక్షల ఎకరాలలో రైతులు పంటలు వేశారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## అనర్హులు అని తేలితే నిర్మాణంలో ఉన్నా రద్దు చేస్తాం.. మంత్రి పొంగులేటి హెచ్చరిక

జనవరి మూడో వారంలో నిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జనవరి 26న లబ్ధిదారులను ఎంపిక చేసిన 562 గ్రామాల్లో ఎదురైన పరిస్థితులు, మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని ఎంపిక ప్రక్రియ చేపట్టాలని సూచించారు. నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

వీలైనంత మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అర్హులకే లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఏ దశలో ఉన్నా అనర్హులని తేలితే వాటిని రద్దుచేస్తామని ప్రకటించారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం నిరుపేదలు ఎదురుచూస్తున్నారని, వారి ఆశలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో హౌసింగ్ స్పెషల్ సెక్రెటరీ జ్యోతి బుద్ధా ప్రకాశ్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ పాల్గొన్నారు.

## ఏనాడూ ఇది కావాలని పార్టీని అడగలేదు: విజయశాంతి

**మొదటి పేజీ తరువాయి**

"నేను గతంలోనూ కాంగ్రెస్‌లో పనిచేశాను. కానీ, ఏనాడూ ఇది కావాలని పార్టీని అడగలేదు. పార్టీ హైకమాండ్ నాకు అవకాశం ఇచ్చినా.. నాకు వద్దు.. నేను ముందు పనిచేస్తా అని అన్నాను. గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేశాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు నేను తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చాను. పార్టీ హైకమాండ్ ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటుందో ఎవరికీ తెలియదు. ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలనుకుంటుందో అదే ఇస్తుంది. పార్టీలో ఉన్నవారందరూ కాస్త ఓపిక పట్టాలి. పార్టీ నాకు ఎప్పుడు బాధ్యతలు అప్పగిస్తుందో.. అప్పుడే మాట్లాడాలి.. పని చేయాలి అని అనుకున్నాను. అవకాశం కోసం ఎదురు చూశాను. కాంగ్రెస్ పార్టీలో ఒక సిస్టమ్ ఉంది. అది మీరకుండా ప్రతిఒక్కరూ పనిచేయాల్సి ఉంటుంది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించే దిశగా పోరాడుతాం" అని అన్నారు.

## అసెంబ్లీ వేదికగా మీ బండారాన్ని బయటపెడతాం

మహిళా సంఘాల బ్యాంకు రుణాలకు ప్రజా ప్రభుత్వం వడ్డీలు చెల్లించడం లేదన్న మాజీ మంత్రి హరీష్ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. పరేడ్ గ్రౌండ్లో మహిళా సభ విజయవంతమైంది. అందుకే కడుపు మంటతో కళ్ళల్లో నిప్పులు పోసుకొని హరీష్ రావు అబద్ధాలు వల్లే వేస్తున్నారన్నారు. మీ ప్రభుత్వంలో మహిళలకు మీరేం చేయలేదని విషయం మహిళలందరికీ తెలుసు అని, వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదు. మహిళలు అప్పుల పాలవుతున్నారు.. ఆగం అవుతున్నారని హరీష్ రావు ఇప్పుడు మోసలి కన్నీరు కారుస్తున్నారని ఆమె మండిపడ్డారు. మహిళా సంక్షేమం పట్ల మీది దరిద్రమైన పాలన అని ఆమె మండిపడ్డారు. మీ పాలనలో మీ ఆడబిడ్డ కవిత ఒక్కరే ఎదిగారన్నారు మంత్రి సీతక్క. బతుకమ్మ వేడుకలు అయినా, బీసీ ఉద్యమం అయినా, మహిళా ఉద్యమమైనా కవితే హైజాక్ చేస్తారన్నారు. కవిత తప్ప ఏ ఆడబిడ్డ ముందుకు రావద్దు అన్నది టీఆర్ఎస్ లక్ష్యమని, అందుకే లక్ష మంది తరలివచ్చి మహిళా సభను సక్సెస్ చేస్తే మీరు ఓర్వ లేకపోతున్నారని, మీరు ఐదు సంవత్సరాలలో మహిళా సంఘాలకు 3485 కోట్లు చెల్లించాల్సి ఉండగా..కేవలం 409 కోట్లు మాత్రమే చెల్లించారన్నారు మంత్రి సీతక్క.

అంతేకాకుండా..'హరీష్ రావు ఆర్థిక మంత్రిగా చివరి మూడేళ్లలో మహిళా సంఘాల వడ్డీల కోసం నయా పైస చెల్లించలేదు.. మహిళలకు మూడేళ్లు గుండు సున్నా పెట్టి పోయారు.. వేల కోట్ల వడ్డీలు చెల్లించకుండా మహిళలను మోసం చేశారు.. ఆడబిడ్డలు రూపాయి రూపాయి పోగేసుకున్న అభయహస్తం డబ్బులను దిగమింగిన చరిత్ర మీది.. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మహిళలకు పూర్తి స్థాయిలో వడ్డీలు చెల్లించాము.. ఈ ఏడాదికి సంబంధించి వడ్డీలు మహిళలకు చెల్లించే ప్రక్రియ కొనసాగుతోంది.. ప్రమాదవశాత్తు మహిళా సంగం సభ్యురాలు మరణిస్తే ప్రమాద బీమా ఇవ్వాలన్న ఆలోచన మీరు చేయలేదు.. కానీ నేను మహిళా సంఘాలకు భారం కాకుండా సభ్యురాలి కుటుంబం ఇబ్బందులు పడకుండా పది లక్షల రూపాయల ప్రమాద బీమా చెల్లిస్తున్నాం.. ఇప్పటికే 400 మంది మహిళలకు 40 కోట్లకు పైగా చెల్లిస్తున్నాం.. మహిళా సంఘాల పట్ల ఇది మా చిత్తశుద్ధి.. అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ గా హరీష్ రావు వ్యవరిస్తున్నారు.. అసెంబ్లీ వేదికగా మీ బండారాన్ని బయటపెడతాం.. ఎవరు మహిళా సంక్షేమం కోసం కోసం ఎంత చేశారు తేలుస్తాం%ొ% మహిళా సంఘాలను పంపించిన మీకు మహిళా సంక్షేమంపై మాట్లాడే అర్హత లేదు%ొ% ప్రజా ప్రభుత్వంలో మహిళలు 10 మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారు.. ఒక లక్ష్యం నిర్దేశించుకుని మహిళలను కోటీశ్వరులు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం%ొ% నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఆర్థిక చేయుట అందించి మహిళలను ఎన్నో వ్యాపారాల్లో ప్రోత్సహిస్తున్నాం.. మహిళలకు ఏం చేయడం లేదని రెచ్చగొట్టడమే మీ పని%ొ% మహిళల గురించి మీరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది..' అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు.

# లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన పైళ్ల



మోత్కూర్ 10 మార్చ్ (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం, ముషిపట్ల గ్రామానికి చెందిన బుషిపాక నవీన్ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో, సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ. 60,000 చెక్కును సోమవారం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా పైళ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత కోసం సీఎం సహాయ నిధి ఎంతో గొప్ప అండగా నిలుస్తుంది. ఆర్థికంగా వెనుకబడిన, అత్యవసర వైద్య సహాయం అవసరమైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అత్యవసర సమయంలో ఆర్థిక భరోసాను అందిస్తుంది. ఈ నిధిని మరింత మందికి చేరవేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తండా సత్తయ్య, పనకబండ మాజీ సర్పంచ్ సుదగాని పాండు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరసనిపల్లి సందీప్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొనతం నరేందర్ రెడ్డి, నాయకులు బొల్లేపల్లి శ్రావణ్, ఆలకుంట్ల నరసింహ, ఆలకుంట్ల శ్రీను పాల్గొన్నారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల్లో మంచి స్పందన రాగా, బాధితుడు బుషిపాక నవీన్ ఈ ఆర్థిక సహాయానికి హర్షం వ్యక్తం చేశారు.

## ప్రణయ్ హత్యాకేసు నిందితులకు

# తగిన శిక్ష పడింది

-దాసరి తిరుమలేష్



మోత్కూర్ 10మార్చ్( క్రాంతి న్యూస్):కుల మహమ్మారి మత్తులో కండ్లు మూసుకొని పరువు పేరుతో అత్యంత కిరాతకంగా ప్రణయ్ ని అత్య చేసిన నిందితుల్లో ప్రధాన నిందితుడు గతంలోనే అత్మ హత్య చేసుకోగ ఈరోజు ఒకరికి ఉరి శిక్ష మిగతా నిందితులకు రాజ్యాంగ బద్ధంగా యావజ్జీవ కారాగార శిక్ష వేసిన ఎస్సి ఎస్టీ జిల్లా సెషన్స్ రెండో అదనపు న్యాయ స్థానానికి పోలీస్ వ్యవస్థ కు మరియు అయిదు సంవత్సరాల తొమ్మిది నెలలుగా నిందితులకు శిక్ష పడడమే ధ్యేయంగా కేసు వాదించిన అడ్వాకెట్ దర్శనం నర్సింహా గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియచేస్తూ కుల మహమ్మారి మత్తులో తప్పులు చేసే వారి గుండెల్లో ఈ తీర్పు రైళ్లు పరుగెత్తిస్తుంది అని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ అన్నారు.

## కంచర్ల రామకృష్ణారెడ్డి ఆరోపణలు నిరాధారమైనవి



మోత్కూర్ 10 మార్చ్( క్రాంతి న్యూస్):

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి చేసిన ఆరోపణలకు,విమర్శలకు ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, మోత్కూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ తీవ్రంగా స్పందించారు. తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ఎమ్మెల్యే మందులు విశేష కృషి చేస్తున్నారని వారన్నారు. మోత్కూర్ రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి చూడలేకనే బిఆర్ఎస్ నేతలు తప్పుడు ఆరోపణలు ప్రచారం చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కంచర్ల యాదగిరి రెడ్డి మాట్లాడుతూ తప్పుడు ఆరోపణలు చేస్తూ, రాజకీయ లబ్ధి పొందాలని బిఆర్ఎస్ నేతలు చూస్తున్నారని అన్నారు. కంచర్ల రామకృష్ణారెడ్డి ఉద్దేశించి మాట్లాడుతూ వెంచర్ల పంచాయతీలో లక్షలు వసూలు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. గాదరి కిషోర్ తో కలిసి ఇసుక తందాలు చేసింది మీరు కాదా అన్నారు. నీ సొంత కొడుకు సహకార సంఘం చైర్మన్ కావడానికి డబ్బులు చేత పట్టుకొని కాంగ్రెస్ వాళ్ళ ఇంటికి తిరిగింది మీరే కదా అని గుర్తు చేశారు. అలాంటి మీరు కాంగ్రెస్, ఎమ్మెల్యే మందుల సామెల్ ను విమర్శించడం అస్యపదంగా ఉందన్నారు. ప్రజలు ఎవరి నిజస్వరూపం ఏంటో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు గుర్రం కవిత లక్ష్మీ నరసింహారెడ్డి మాట్లాడుతూ, “మున్సిపాలిటీలో అభివృద్ధి ఎలా జరిగిందో ప్రజలందరికీ తెలుసన్నారు. అభివృద్ధిలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే తెచ్చిన నిధులతో ప్రతి గల్లీకి సీసీ రోడ్లు , మంచినీటి కోసం పైపులైన్లు ప్రధాన రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కమిషన్లకు కక్కుర్తిపడి అభివృద్ధిని పక్కన పడేసిన మీరు, అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత మీకు లేదన్నారు. “50 ఫీట్ల రహదారిని, మీ హయాంలోనే 40 ఫీట్లకు కుదించారని, గుర్తు చేసారు. కమిషన్లకు ఆశపడి ముందుగానే డివైడర్ నిర్మించి, ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టింది మీరు కాదా?” అని ప్రశ్నించారు. పిఎసిఎస్ చైర్మన్ పేలపుడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, “రైతు సేవ సహకార సంఘం నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపిస్తున్న రామకృష్ణారెడ్డికి నిజాలు తెలియవా?,అన్నారు. పెట్రోల్ బంకు పేరుతో 50 లక్షల నిధులు దుర్వినియోగం చేసింది బిఆర్ఎస్ పాలకులే అన్నారు. 50 లక్షలు నిధులు వెచ్చించినా, ఒక్క రూపాయి కూడా సహకార సంఘానికి లాభం రాలేదన్నారు. అప్పుడు నిధుల్ని దారి మళ్లించిన బాధ్యత ఎవరిది?” అని ఘాటుగా స్పందించారు. త్వరలోనే అన్ని రికార్డులు మా చేతికి వస్తాయని. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చైర్మన్‌గా ఉన్న అశోక్ రెడ్డి విచారణకు సిద్ధంగా ఉండాలన్నారు, నిధుల దుర్వినియోగానికి పక్కా ఆధారాలు బయటపడతాయి అని హెచ్చరించారు. తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో తీసుకపోతున్న మందుల సామెల్ పై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రచారం చేస్తే, కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని తగిన రీతిన బుద్ధి చెప్తారని,మండల ప్రధాన కార్యదర్శి బాలరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అవిశెట్టి ఆవిలిమల్లు, పేలపూడి సత్యనారాయణ చౌదరి, మల్లారెడ్డి, నాయకులు పోలినేని ఆనందమ్మ, పోలినేని స్వామి రాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పోచం జగన్, నాయకులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, బద్దం నాగార్జున రెడ్డి, మందుల సురేష్, బయని రాజు, పల్లపు సమ్మన్న, గుండు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్ర స్వామి కి పంచామృతంతో అభిషేకం



పాల్వంచ ,10 మార్చి (క్రాంతి న్యూస్):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి రామాలయ భజన మందిరంలో పునర్వసు నక్షత్ర సందర్భంగా స్వామివారికి అమ్మవారికి మూలమూర్తులకి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు . ఈ సందర్భంగా అర్చకులు వంటవంశీ కృష్ణ అయ్యగారు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదలను పంపిణీ చేశారు పూజా కార్యక్రమంలో ఆలయ ఈవో రజినీకుమారి ఆలయ మాజీ ధర్మకర్త చలవాది ప్రకాష్ . ఆలయ సిబ్బంది మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# మోత్కూర్‌లో సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు



మోత్కూర్ 10మార్చ్(క్రాంతి న్యూస్)మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని మజీతే ఏ నూర్ మసీద్ ప్రాంగణంలో పర్లేర్ల వెంకన్న ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఉపవాస దీక్షను ముగించుకుని, ప్రార్థనలు చేసి పవిత్రతను పొందారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ వెంకన్న రంజాన్ మాసం సోదరభావం, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మత భేదాలను పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఇఫ్తార్ విందులో పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మత సామరస్యాన్ని బలపరిచేందుకు దోహదం చేస్తాయని అన్నారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో పర్లేర్ల వెంకన్నను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షాకిరుద్దీన్ ప్రచార కార్యదర్శి మజీతే ఏ నూర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సమీరుద్దీన్, జిట్ట నరేష్, మజీద్ కమిటీ సభ్యులు సీనియర్ మొహమ్మద్ మునీరుద్దీన్, ఎండి ఖలీల్, మహమ్మద్ షాకిరుద్దీన్, అమీర్, జానీ పాషా, అలిముద్దీన్, జాంగిర్ పాషా, సలీం, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# ధారూర్ మండల్ లోని నర్సాపూర్ గ్రామంలో ఘనంగా బీరప్ప ల జాతర మహోత్సవం



ధరూర్ ,10 మార్చి (క్రాంతి న్యూస్): వికారాబాద్ జిల్లా ధరూర్ మండల్ నర్సాపూర్ గ్రామంలో బీరప్పల జాతర మహోత్సవానికి హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ పిఎ,సిఎస్ చైర్మన్ జైదుపల్లి హన్మంత్ రెడ్డి మరియు మాజీ జెడ్పిటిసి పట్లోళ్ల రాములు, మాజీ ఎంపిటిసి, పట్లోళ్ల బసప్ప జాతర మహోత్సవ కార్యక్రమానికి హాజరైన నాయకులను సాధారంగా అహ్వానించి సన్మానించిన స్థానిక నాయకులు మరియు గ్రామ,కమిటీ అధ్యక్షులు మల్లేశం , ఊరేళ్ళ వీరేశం , కె మధుసూదన్ రావు,కావలి కాశీరామ్ , రాజు, యాదయ్య, సిద్దుల పాండు,బీర్ల పాండు, అనంతయ్య,నాగేష్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## 18 వ వార్డ్‌లో మహిళా దినోత్సవం

భద్రాద్రి కొత్తగూడెం ,10 మార్చి (క్రాంతి న్యూస్):మహిళా దినోత్సవం సందర్భంగా 18వ వార్డ్ కాంగ్రెస్ ఇంచార్జి హైమావతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ముఖ్య అతిథి లుగా జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న , మాజీ ఎంపిటిసి కొల్లు పద్మ హాజరు అయ్యారు ఇందులో భాగంగా ఆర్ పి అరుణ, ఆశ వర్కర్ ప్రశాంతి, అగన్వాడీ టీచర్ శ్రీదేవి,వార్డు లో మహిళను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు వరుసలో ఉన్నారని రాబోవు రోజులలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో. 18 వార్డు మహిళా సోదరి సోదరీమణులు పాల్గొనడం జరిగింది



# సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



మోత్కూర్ 10మార్చ్( క్రాంతి న్యూస్):

సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ఒక్కొక్కరూ కృషి చేయాలని, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, మహిళలు వివక్షకు గురికాకుండా అక్షరాస్యత వైపు మళ్లాలని ఉద్దేశంతో సావిత్రిబాయి పూలే 1848 జనవరి 1న పూణేలో తొలి పాఠశాల స్థాపించారని, ఎంతో మంది మహిళలను ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, స్థానిక నాయకులు వారాల యాదగిరి, అమరేందర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి పూలే

**డి.యస్.యఫ్.ఐ రాష్ట్ర నాయకుడు శాంతి కుమార్**



గార్ల ,10 మార్చి (క్రాంతి న్యూస్):మనదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు మహిళలకు మొదటిపాఠశాల స్థాపించిన,సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే. సమాజంలో మహిళా విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే అని గార్ల మండల కేంద్రంలో డి.యస్.యఫ్.ఐ ఆధ్వర్యంలో వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది...ఈ సందర్భంగా మాలోత్ శాంతి కుమార్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను, మనువాద సంప్రదాయాలను, ఆధిపత్యవర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించి సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలి ఆమె. భారతదేశ చరిత్రలోనే సామాజిక విప్లవకారుడిగా ఘనతకెక్కిన జ్యోతిబా పూలే సతీమణే “సావిత్రిబాయి పూలే”. కులమతాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన నిమ్నజాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిభాపూలే అర్ధాంగి ఆమె. భర్తకు తగ్గ భార్యగా సావిత్రి కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ, ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువు కొనేందుకు ఆమె పాఠశాలలు సైతం ప్రారంభించారు. విద్యార్థినిలు కూడా సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి అన్ని రంగాల్లో రాణించాలని కోరుతున్నాను. సమాజంలో తల్లిదండ్రులు బాల్యవివాహాలను జరిపించ కుండా తమ పిల్లలను మంచి చదువులు చదివేలా ప్రోత్సహించాలి. దేశంలో ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేలా ప్రభుత్వాలు కూడా కఠినమైన చట్టాలు తీసుకురావాలి, అమలు చేయాలి. సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం.క్రాంతి బాయిగా ప్రజలందరూ పిలుచుకునే శ్రీమతి కీ.శే. సావిత్రి బాయి పూలే గారి జయంతి సందర్భంగా నేడు వర్ధంతి సందర్భంగా ఆమెకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల మండల నాయకులు అజ్మీర.వెంకన్న, భూక్య. ౘశీను,బాధవత్. భూక్య లక్ష్మణ్ యగేంధర్,మహమ్మద్. సలీం, ఈశ్వర్,మోతిలాల్, సైదులు,మధు,చిన్న బాలుడు మాళోత్ విరాట్ విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం వెళ్లే భక్తులకు గుడ్‌న్యూస్..




శ్రీశైలం : భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రమైన శ్రీశైలంలో ఈ నెల 27 నుంచి 31 వరకు ఉగాది మహోత్సవాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఉత్సవాల ఏర్పాట్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఉగాదికి కర్నాటకతో పాటు మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారన్నారు. ఈ మేరకు వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ.. ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్సవాలు 27న మొదలైనా.. వారం రోజుల ముందు నుంచే క్షేత్రానికి భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో మార్చి 20 వరకు ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని చెప్పారు. మార్చి ఒకటిన నిర్వహించిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు అన్ని విభాగాలు కార్యాచరణ ప్రణాళిక మేరకు ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. స్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ ఎలాంటి లోటుపాట్లు లేకుండా పరిపూర్ణంగా నిర్వహించాలని వైదిక సిబ్బందికి సూచించారు.

ఉత్సవ పూజాధికాలన్నీ సమయానికే ప్రారంభించాలన్నారు. దర్శనానంతరం భక్తులకు దాదాపు 12 లక్షల లడ్డూ ప్రసాదాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాన్ని ఆదేశించారు. ఉత్సవాలకు కాలిబాట మార్గంలో అనగా వెంకటాపురం, నాగలూటి, దామెర్లకుంట్ల, పెద్దచెరువు, మఠంబావి, భీమునికొలను, కైలాసద్వారం మీదుగా క్షేత్రానికి వస్తారని.. ఈ మేరకు ఆయా మార్గాల్లో కావున కాలిబాట మార్గంలో తగిన సదుపాయాలను కల్పించాలని సంబంధిత విభాగాలను ఆదేశించారు. అటవీశాఖ అధికారుల సమన్వయంతో ఆయా ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా కాలిబాటలో భక్తులకు మంచినీటిని అందించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని చెప్పారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఏర్పాటు చేసినట్లుగానే కైలాసద్వారం వద్ద అదనపు మంచినీటి ట్యాంకులను ఏర్పాటు చేయాలన్నారు. సాక్షిగణపతి, హఠకేశ్వరం, శిఖరేశ్వరం, కైలాద్వారంతో పాటు క్షేత్రంలో భక్తులు బసచేసే పలు ప్రదేశాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు.

కాలిబాట మార్గంలోని నాగలూటి, పెచ్చెర్వు, కైలాసద్వారం మొదలైన చోట్ల.. శ్రీశైలక్షేత్ర పరిధిలో పలుచోట్ల భక్తులకు అన్నదానం చేసే దాతలకు దేవస్థానం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. క్యూలైన్లలో వేచివున్న భక్తులకు నిరంతర మంచినీరు, అల్పాహారాన్ని అందజేసే ఏర్పాట్లు చేయాలని అన్నదాన, ఆలయ, క్యూలైన్ల నిర్వహణ విభాగాలను ఈవో ఆదేశించారు. ఎండతాకిడి అధికంగా ఉన్నందున క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో అవసరమైనచోట్ల కూలర్స్‌ను ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. ఉగాది మహోత్సవాల్లో కూడా పలు చోట్ల షామియానాలు, పైపె పెండాల్స్ చలువ పందిర్లు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకుని క్షేత్రపరిధిలోని పలు ఆరుబయలు ప్రదేశాలలో లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. దేవస్థానం అతిథిగృహాల ప్రాంగణం, ఉద్యానవనాలు, తాత్కాలిక వసతి ప్రదేశాలు మొదలైన చోట్ల వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో ఈ తాత్కాలిక లైటింగ్‌ని ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. పారిశుధ్యంపై దృష్టి పెట్టాలన్నారు.

ఎప్పటికప్పుడు చెత్తచెదారాలను తొలగించేందుకు అవసరమైన సంఖ్యలో ట్రాక్టర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మహాశివరాత్రికి ఏర్పాటు చేసినట్లుగానే భక్తుల సౌకర్యార్థం అవసరమైన మేరకు ఉచిత బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. ఉత్సవాల్లో భక్తులను అలరించేందుకు కన్నడ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. కన్నడ భక్తి సంగీతవిభావరి కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో పాటు కన్నడ ప్రవచనాలు, కన్నడ భక్తి నాటకాలను కూడా ఏర్పాటు చేయాలని సంబంధిత విభాగాన్ని ఆదేశించారు. ఉత్సవాలలో భక్తుల సౌకర్యార్థమై నందిసర్కిల్, కల్యాణకట్ట, పాతాళగంగమెట్లమార్గం, సాక్షిగణపతి, హేమారెడ్డి మల్లమ్మ మందిరం, సెంట్రల్ పార్కింగ్, దేవస్థానం వైద్యశాల మొదలైన చోట్ల తాత్కాలిక సమాచార కేంద్రాలను ఏర్పాటు చేసి అందులో సిబ్బందిని నిరంతరం అందుబాటులో ఉంచాలని చెప్పారు. మల్లన్న సన్నిధిలో ఈ నెల 27 నుంచి ఉగాది మహోత్సవాలు..!

# శ్రీచైతన్యలో ఐటీ అధికారుల సోదాలు..?



తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన విద్యా సంస్థ శ్రీచైతన్య విద్యా సంస్థల కార్యాలయాల్లో ఆదాయం పన్నుశాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. విద్యా సంస్థలకు వస్తున్న ఆదాయం, ఆ ఆదాయంపై చెల్లిస్తున్న పన్నులు, విద్యా సంస్థల నిర్వహణకు వ్యయంపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యం భారీగా పన్ను ఎగవేతకు పాల్పడినట్లు ఆదాయం పన్నుశాఖ పరిశీలనలో తేలింది. దీంతో హైదరాబాద్, విజయవాడ సహా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో గల శ్రీచైతన్య విద్యా సంస్థల కార్యాలయాల్లో సోమవారం ఉదయం నుంచి తనిఖీలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో గల శ్రీ చైతన్య విద్యా సంస్థల కార్పొరేట్ కార్యాలయం సహా అన్ని కళాశాలల్లోనూ తనిఖీలు కొనసాగుతున్నాయి.

# సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త : విద్యార్థుల రాజకీయ పార్టీ అధ్యక్షురాలు : సాత్విక రెడ్డి



క్రాంతిన్యూస్ ::భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా విద్యార్థుల రాజకీయ పార్టీ అధ్యక్షురాలు సాత్విక రెడ్డి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళల హక్కులు మరియు విద్యను మెరుగుపరచడంలో కీలక పాత్ర వహించిందని తెలిపారు. ఆమె అనగారిన వర్గాలకు మరియు బాలికలకు విద్యను అందించడంలో ఎన్నో అడ్డంకులను ఎదిరించి పోరాడన్నారు. ఆమె భారతదేశంలో సామాజిక సమానత్వం తీసుకురావడానికి ఎంతో కృషి చేసిందని అన్నారు. సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త, విద్యావేత్త మరియు కవయిత్రి అని ఆమె చేసిన సేవలు మన దేశానికి ఎంతో గర్వకారణం అని అన్నారు

# ఐటిఐ అప్రెంటిషిప్ మేళ విజయ వంతం



క్రాంతిన్యూస్ :కొత్తగూడెం గవర్నమెంట్ ఐటిఐ నందు ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళ ను సోమవారం నిర్వహించారు. అప్రెంటిషిప్ ల కోసం టాటా అడ్వాన్స్ సిస్టం హైదరాబాద్, మేధా సర్వో డ్రైవ్ హైదరాబాద్ ,ఎల్ అండ్ టి హైదరాబాద్, ఆర్ టి సి, బిఈ ఎల్ వంటి వివిధ కంపెనీలతో రుద్రంపూర్ ప్రభుత్వ ఐటిఐ లో అప్రెంటిస్షిప్ మేళా సోమవారం నిర్వహించారు. ఐటిఐ ఫిట్టర్ ఎలక్ట్రిషన్, వెల్డర్, టర్నర్ ,మెషినిస్ట్, మోటార్ మెకానిక్ ,డీజిల్ మెకానిక్ అప్రెంటిషిప్ ట్రేడ్లలో ఎంపిక చేసి అప్రెంటిస్ షిప్ కి తీసుకున్నారు.

టా టా ఏరో స్పేస్ లో 40 మంది, మేధ సర్వో డ్రైవ్ లో 13 మంది, ఎల్ అండ్ టి మద్రాసు లో 54 మంది, టి - హబ్ హైదరాబాద్ లో 29 మంది అభ్యర్థులు అప్రెంటిస్ అవకాశాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ రమేష్ , ట్రైనింగ్ ఆఫీసర్ శోభన్ బాబు, అధ్యాపక బృందం మరియు కంపెనీ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు వేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి.

**కాంట్రాక్టర్ లైసెన్స్ ను రద్దు చేయాలి.**
**తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్**



క్రాంతిన్యూస్ :ముత్తి తండా క్రాస్ రోడ్డు నుండి వయా ముత్తితండా మీదుగా పోచారం వరకు వెళ్ళు బీటి రోడ్డు నిర్మాణం నాణ్యత లోపంగా వేసిన కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టర్ లైసెన్సును రద్దు చేయాలని ముత్తితండా గ్రామస్తులు భారీగా ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. తండాలకు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తండాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్న సందర్భంలో రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించకుండా తూతూ మంత్రంగా నాణ్యత లోపంగా రోడ్డు వేసి బిల్లులు కాజేస్తున్న కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు వెంటనే తీసుకొని అటువంటి కాంట్రాక్టర్ల లైసెన్సు్లు రద్దు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా హరినాయక్ డిమాండ్ చేశారు. ఆర్ అండ్ బి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బిటి రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించే విధంగా కృషి చేయాలని లేనియెడల తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంబంధిత అధికారుల ఆఫీసు ముందు తండ ప్రజలతో భారీగా ధర్నా రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు శ్రీను, రమేష్, మల్సూర్, శంకర్ మరియు ముత్తితండా గ్రామస్తులు భారీగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పద్మశ్రీ సోములాల్ ని బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి ఎన్ నాయక్ ఆధ్వర్యంలో. సన్మానించినారు



హనుమకొండ ,10 మార్చి (క్రాంతిన్యూస్ ): ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ చీఫ్ ఇంజనీర్ జవహర్ లాల్ నాయక్ రిటైర్డ్ జెడి ధర్మానాయక్, రిటైర్డ్ సూపర్డెంట్ భావ్ సింగ్ నాయక్, రిటైర్డ్ జీఎం జవహర్లాల్, లైబ్రరీయన్ జవహర్లాల్, జర్నలిస్టు లావుడియా రాజు నాయక్, భూక్య శ్రావన్ నాయక్, వాలు నాయక్, అమృనాయక్, కిషన్ నాయక్ రిటైర్డ్ ,శ్రీరామ్, యాకూబ్ లక్ష్మణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని, నాయక్ కి శాలువాతో సత్కరించి సన్మానించినారు

# మంచినీటి పైప్ లైన్ మట్టి తవ్వకం పనులను పరిశీలించిన తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్



క్రాంతిన్యూస్ ):మంచి నీటి పైప్ లైన్ ఏర్పాటుకు చేస్తున్న మట్టి తవ్వకం పనులను పరిశీలించిన రామగుండం తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ " 20 డివిజన్లో ముఖ్యంగా తబితా ఆశ్రమం పరిసరాలు, భరత్ నగర్, ఎస్టి కాలనీ కొన్ని ప్రాంతాలకు మంచినీటి సమస్య తీవ్రంగా ఉంటుంది. అందుకోసం సంపు నిర్మాణం జరిగినప్పటికి, పైపులైను ఏర్పాటు చేయడం కాస్త ఆలస్యం అయిందని, ఈ రోజు పైప్ లైన్ కోసం మట్టి తవ్వకం జరుతుందని, సకాలంలో పైప్ లైన్ పని పూర్తి చేయాలని గుత్తేదారుని కొరామని, ఈ ఎండాకాలంలోనే మంచినీటి ప్రజలకు అందించాలని మున్సిపల్ అధికారులని కొరామని, ఈ సమయంలో ఇట్టి నిర్మాణం కు సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి, కమీషనర్ అరుణశ్రీ కి, మున్సిపల్ ఇంజనీర్ల కు ప్రత్యేక ధన్యవాదములని"అన్నారు

# ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశం.



క్రాంతిన్యూస్ : సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 99 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు , ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే , గ్రామ పంచాయతి , ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్ డి ఓ వాసు చంద్ర ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లో ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ ల కు రక్షణ కరువు

## అక్రమ క్వార్టర్ ఖాళీ చేయమంటే దాడులు

భద్రాద్రి కొత్తగూడెం ,10 మార్చి (క్రాంతిన్యూస్ ): సింగరేణి భూగర్భంలోకి దిగి తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బోగ్గును వెలికి తీసి సంస్థ పురోభివృద్ధికి సింగరిణి కార్మికులు తోడ్పాటునందిస్తుంటారు. . అదే కార్మకులు తమ అవసరాల కోసం తమకు కేటాయించిన క్వార్టర్ ల ముందు చిన్న షెడ్డు నిర్మాణం చేసుకుంటే నే నానా హంగామా చేసి ఇబ్బందులకు గురి చేసే సింగరేణి అధికారులు సింగరేణి క్వార్టర్ లు బయటి వ్యక్తులు అక్రమించుకుంటుంటే చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.



ఏరియాలో సింగరేణి క్వార్టర్లు కబ్జాకు గురవుతున్నాయి. ప లు గనులు, ఓపెన్ కాస్ట్, మూసివేతతో ఏరియాలో కార్మికుల సంఖ్య తగ్గింది. దీంతో పలు క్వార్టర్లు ఖాళీగా ఉండడంతో కార్మికేతరులు వాటిని ఆక్రమించుకుని అందులో నివాసం ఉంటున్నారు. వారికి రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

సింగరేణి సంస్థ క్వార్టర్ ల ను పరిరక్షించేందుకు సింగరేణి సెక్యూరిటీ సంస్థ తో పాటు ప్రైవేటు సంస్థ కూడా సెక్యూరిటీ గార్డ్ లను నియమించి నిరంతరం క్వార్టర్ ల ను పర్య వేక్షిస్తుంటారు. ఎవరు అయినా క్వార్టర్ ను అక్రమించినా, ఎది అయినా పని చేసిన పై అధికారులకు సమాచారం ఇస్తుంటారు. కానీ అధికారులు ఆక్రమణ క్వార్టర్ ల విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అంతు చిక్కని ప్రశ్న. తమ అవసరాల కోసం క్వార్టర్ చుట్టూ గోడ కట్టుకున్నా వెంటనే వచ్చి కూల్చివేసే అధికారులకు ఇవేమీ కనిపించడం లేదా అని కార్మికులు ఆరోపిస్తున్నారు.

క్వార్టర్ నీ ఆక్రమించుకున్న వారిని ఖాళీ చేయమంటే వచ్చిన సెక్యూరిటీ గార్డ్ ల మీద దాడులకు కూడా దిగ బడుతున్న సందర్భాలు కూడా లేకపోలేదు. నాయకుల అండదండల తో నే యదేచ్చగా క్వార్టర్ ల లో వుంటున్నారు అని ప్రజలు గుస గుస లాడుతున్నారు. ఎవరు అయినా క్వార్టర్ మీద పిర్యాదు చేస్తే ఏదో తూ తూ మంత్రంగా విచారణ జరుపుతున్నారు అన్న అపవాదు లేక పోలేదు. అక్రమంగా వుంటున్న వారికి కొంత మంది మద్దతు పలుకు తున్నారు అన్నది జగమెరిగిన సత్యం. ఇంట్లో పిల్లలను దారి లో పెట్టలేని వారు,అమ్మాయిల హాస్టల్ లో వుంటున్న కొన్ని వందల మంది అమ్మాయిలుకి ఎలా పని చేస్తారు అని కార్మిక కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.పేరు ఒకరిది దానిలో ఉండేవాళ్లు మరొకరు సింగరేణి క్వార్టర్ కి మరమ్మత్తులు చేసుకోవాలంటే వివిధ రకాల అనుమతులు కావాలనే అధికారులకి అక్రమంగా ఉన్న వారు మాత్రం కనపడటం లేదు అసలు క్వార్టర్లలో వారిని అనుమతించింది ఎవరు? సంబంధిత అధికారులకు తెలియకుండానే వారు వివాసం ఉంటున్నారా? అనేది ఎవ్వరికీ అర్థం కానీ ప్రశ్న?

కరెంట్ , నీళ్లు ఉచితంగా వాడుకుంటూ వారు ఆడింది ఆట పాడింది పాట అన్నట్టుగా ఉంది వారి నిర్వాకం. అక్రమంగా వుంటున్నారు అని తెలిసినా వారి క్వార్టర్ యొక్క కరెంటు గాని నీటి సదుపాయం కానీ తొలగించక పోవడం కోస మెరుపు. సింగరేణి ఆస్తిని కాపాడాల్సిన ఉద్యోగులు ఇలా చేస్తే ఎలా అని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు

# ఎస్సీ వర్గీకరణ పూర్తి అయ్యేవరకు గ్రూప్స్ ఫలితాలను నిలుపుదల చేయాలి.

### -బేడ, బుడగ జంగం, జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు

హుజురాబాద్ మార్చి 10( క్రాంతిన్యూస్ ): రాష్ట్రంలో గ్రూపు1, గ్రూప్ 2, గ్రూప్3లతో పాటు అన్ని రకాల ఫలితాలు నిలుపుదల చేయాలని బేడ, బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అతి త్వరలో పూర్తి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు చర్యలు చేపడుతున్నట్లు ప్రకటిస్తూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తికాక ముందే నేడు గ్రూప్1 ఫలితాలు ప్రకటించడం, అదేవిధంగా ఈనెల 11న గ్రూప్ 2, 14న గ్రూప్ 3, ఈనెల 17న హాస్టల్ వార్డెన్ ఆఫీసర్, 19న ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ ఫలితాలు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిందన్నారు. అంటే ఎస్సీ వర్గీకరణ జరగక ముందే అన్ని రకాల ఉద్యోగాలు పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారని మండిపడ్డారు. సీఎం ఆదేశాలతో మన ఎస్సీ వర్గానికి మొత్తం తీవ్ర అన్యాయం జరిగే అవకాశాలు ఉన్నాయని,. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు ఆ చట్టం జీవో రూపంగా వచ్చి అమలు జరిగేంత వరకు గ్రూపు1, గ్రూప్ 2, గ్రూప్ 3 అన్ని రకాల ఫలితాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎలక్షన్ ముందు ఎస్సీ రిజర్వేషన్ శాతం 15% ఉన్నదాన్ని 18 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, త్వరలో అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ విషయంలో చట్టబద్ధత చేసే సమయంలో 15% ఉన్న ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 18 శాతానికి పెంచి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుకుంటున్నామన్నారు. గ్రూపులో ఉన్న 15 కులాలు అన్ని రంగాలలో వెనకబడిపోయారని , కనుక జనాభా ధమాస ప్రకారం కాకుండా సుప్రీంకోర్టు ఇచ్చిన సూచన ప్రకారం మరో రెండు శాతం రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని, 'ఏ' గ్రూపులో ఉన్న 15 కులాలకు అన్ని రంగాలలో వెనుకబడిపోయారని, కనుక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 15 కులాల్లో మేజర్ కులమైన బేడ బుడగ జంగాలకు చైర్మన్ పదవి ఇచ్చి పదివేల కోట్ల రూపాయలు నిధి ఏర్పాటు చేయాలని, ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తూర్పాటి లింగయ్య, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పత్తి భాషా శివ, రాష్ట్ర కోశాధికారి డొక్కా రాజేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వానరాశి వెంకట్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం ముత్తు, చింతల అంజి, సిరిగిరి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలేకు నివాళులు అర్పిస్తున్న డిఎస్ఎఫ్ఐ నాయకులు.

### సావిత్రి బాయి పూలే స్ఫూర్తితో పోరాడాలి.డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీకాంత్.

డోర్నకల్ ,10 మార్చి (క్రాంతిన్యూస్ ):చదువుల తల్లి సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పోరాడాలని డిఎస్ఎఫ్ పై రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీకాంత్ నాయక్ అన్నారు. సోమవారం డోర్నకల్ మండల పరిధిలోని హూన్యతండా గ్రామంలో సోమవారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమం డోర్నకల్ మండల నాయకులు బోడ నరేష్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీకాంత్ పాల్గొని పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీకాంత్ మాట్లాడుతూ



సమాజంలో కులతత్వ, పురుషాధిక్య, స్త్రీల విద్యాభివృద్ధికి, తుది శ్వాస వరకు అవిశ్రాంతంగా కృషిచేసిన సామాజిక ఉద్యమకారిణి, గొప్ప రచయిత్రి కులం, పితృస్వామ్యం పై కలంతో యుద్ధం నడిపిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని మహిళా సేవ మండల్ పేరిట మహిళా సంఘాన్ని స్థాపించి, వితంతువుల పట్ల వివక్ష అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా పోరాడారు. సత్యసోధక్ సమాజ్ మహిళా విభాగం పేరిట కులాంతర వివాహాలు జరిపించారు. 1948లో మొట్టమొదటిసారిగా కేవలం తొమ్మిది మంది విద్యార్థినులతో ఒక బాలిక పాఠశాలను ఏర్పాటు చేసి దేశంలో ఉన్న మహిళలను అందరికీ చదువు నేర్పించారని.సావిత్రి భాయి పూలేను ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఆమె స్ఫూర్తి తో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ఎఫ్ఐ మండల నాయకులు బానోత్ రాజేందర్, బోడ నరేష్, బోడ వినోద్,భూక్యా బాలాజీ,భూక్యా చంటి,గణేష్, శ్యామ్,సురేష్,రాజేందర్,భద్రు, బోడ అనిల్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరుతో ముందస్తు అడ్మిషన్ చేస్తున్న స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి.

### అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సవ్ తోప్పో కు వినతి పత్రం అందజేసారు.
### ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.



మహబూబాబాద్, మార్చి 10 (క్రాంతిన్యూస్ ): -మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇంటర్నేషనల్ హంగులతో చదువు చెప్తున్నామని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరుతో వెలసిన పోస్టర్లను తక్షణమే తీసేయాలని,అదేవిధంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న యాజమాన్యంపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని తక్షణమే గుర్తింపు రద్దు చేయాలని డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకుడు గుగులోతు సూర్య ప్రకాష్ అడిషనల్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఒక్కొక్క అడ్మిషన్ కు 10 వేల రూపాయల చొప్పున, రిజిస్ట్రేషన్ ఫీజుకు 600 రూపాయల చొప్పున కార్పొరేట్ ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో డొనేషన్లు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.మహబూబాబాద్ జిల్లాలో దాదాపు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులే, గిరిజన విద్యార్థుల ఎక్కువగా ఉంటారని వారి వద్ద నుండి లక్షల రూపాయలు వసూలు చేసి తల్లిదండ్రుల నుండి జలగలాగా రక్తం తాగుతున్నారని అని, విద్యాహక్కు చట్టానికి పూర్తిగా తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జీవో నెంబర్ 1 ప్రకారం ప్రతి ప్రైవేటు పాఠశాలలోనూ గవర్నింగ్ బాడీ ఉండాలని, ఫీజుల వివరాలను పాఠశాలల నోటీసు బోర్డులో ప్రదర్శించాలని, వచ్చిన ఫీజులో కేవలం ఐదు 5% శాతమే లాభాలు పొందాలని, 15 శాతం శాతం నిర్వహణ ఖర్చులకు ఉపయోగించాలని, 15 శాతం నిర్మాణాలు,స్థలం,ఫర్నిచర్,50 శాతం వేతనాలు,15 శాతం ఉపాధ్యాయుల గ్రాట్యూటీ, పీఎఫ్, బీమ తదితర వాటికి ఖర్చు చేయాలని అన్నారు.ఇన్ని నిబంధనలు వున్న ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు అమలు చేయడం లేదని, విద్యాహక్కు చట్టని పూర్తిగా తుంగలో తొక్కుతున్నారని అటువంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# ప్రజావాణి అర్జీలకు గుణాత్మక పరిష్కారం చూపాలి.

### టైం బౌండ్ లో ఫిర్యాదులు వినతులు పరిష్కరించాలి



:క్రాంతిన్యూస్: మెదక్ ప్రతినిధి: 60 దరఖాస్తులు స్వీకరణ ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజావాణి అర్జీలకు...గుణాత్మక పరిష్కారం (Quality of Disposal) చూపాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రభుత్వ జిల్లా అధికారులకు సూచించారు. టైం బౌండ్ లో ప్రజా ఫిర్యాదులు , వినతులు పరిష్కరించాలన్నారు. మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు లతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజావాణికి (60) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ వెల్లడించారు. దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నేరుగా మంటపై కాల్చొద్దు

హెల్త్ న్యూస్,04 మార్చి (క్రాంతిన్యూస్ ):చపాతీలు, రొట్టెలను పెనం మీద చేసుకుంటాం. తర్వాత అది ఉబ్బడానికి నేరుగా మంట మీద ఉంచేస్తారు. అయితే, ఇలా చేయడం ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువ వేడి దగ్గర వండినప్పుడు పదార్థాల నుంచి హెటెరోసైక్లిక్ అమైన్స్ (హెసీఏలు), పాలిసైక్లిక్ అరోమాటిక్ హైడ్రోకార్బన్స్ (పీఏహెచ్‌లు) ఉత్పత్తి అవుతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం ఇవి రెండూ కూడా క్యాన్సర్‌తో ముడిపడి ఉన్నట్టు తెలుస్తున్నది. అధిక ఉష్ణోగ్రతల దగ్గర ఆహార పదార్థాలను వేడి చేసినా, నేరుగా మంటపై వేడికి గురిచేసినా ఈ హానికారక రసాయనాలు తయారవుతాయి.

'ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ టెక్నాలజీ' జర్నల్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ప్రకారం సహజ వాయువుతో పనిచేసే స్టవ్‌లు కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ డై ఆక్సైడ్, పార్టిక్యులేట్ మాటర్ లాంటి వాయు కాలుష్య కారకాలను విడుదల చేస్తాయి. ఇవి ఆరోగ్యానికి హాని చేస్తాయి. కాబట్టి, నేరుగా మంటపై పెట్టకుండా పెనం మీదే రొట్టెను ఓ వస్త్రంతో ఒత్తుతూ కాల్చడం ఉత్తమం. అదే నేరుగా మంటకు గురిచేస్తే రొట్టెలపై నల్లటి మాడు ఏర్పడుతుంది. వీటిలో



ఆక్రిలమైడ్ అనే రసాయనం ఉంటుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం ఇది క్యాన్సర్ కారకం అని తెలుస్తున్నది.

పరిష్కార మార్గాలు

రొట్టెలు, చపాతీలు పూర్తిగా పెనం మీదే కాల్చాలి. నెమ్మదిగా ఒత్తుతూ ఉండాలి.

రొట్టె మీద మాడు గుర్తులు పడకుండా చూసుకోవాలి.

స్టవ్, పెనంపై మసి పేరుకోకుండా జాగ్రత్త వహించాలి.

వీలుంటే ఇండక్షన్, ఎలక్ట్రిక్ స్టవ్‌లను ప్రత్యామ్నాయంగా ఎంచుకోవచ్చు.

నేరుగా మంటపై రొట్టెలను కాల్చడం వల్ల క్యాన్సర్ వస్తుందనడానికి బలమైన ఆధారాలైతే లేవు. కాకపోతే జాగ్రత్తగా

# ఈ ఆకుకూరలను తింటే ఎన్నో లాభాలను పొందవచ్చు..!

హెల్త్ న్యూస్,10 మార్చి (క్రాంతిన్యూస్ ): ఈ ఉరుకుల పరుగుల బిజీ యుగంలో చాలా మంది ఇళ్లలో వండకోవడమే మానేస్తున్నారు. బయట ఆహారాన్నే ఎక్కువగా తింటున్నారు. చేతిలో ఫోన్ ఉంటుంది కనుక ఆఫీస్‌లో లేదా ఇతర ఏ ప్రదేశంలో ఉన్నా సరే ఆన్‌లైన్‌లోనే ఫుడ్‌ను ఆర్డర్ చేసి తమకు ఇష్టమైన వంటకాలను రుచి చూస్తున్నారు.



అయితే బయటి ఫుడ్‌ను ఎప్పుడో ఒకసారి తింటే ఫర్వాలేదు. కానీ చాలా మంది రోజూ బయటి ఫుడ్‌నే తింటున్నారు. ఇది ఆరోగ్యానికి ఎంతో హాని చేస్తుంది. ఇక చాలా మంది ఆకుకూరలను కూడా తినడం లేదు. మనకు అందుబాటులో అనేక రకాల ఆకుకూరలు లభిస్తున్నాయి. ఆకుకూరలను కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకోవాలని, వీటిని తరచూ తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆకుకూరలను తరచూ తింటుంటే అనేక లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు.

మెంతి ఆకు..

మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ఆకుకూరల్లో మెంతి ఆకు కూడా ఒకటి. ఈ ఆకుల్లో విటమిన్లు ఎ, సిలతోపాటు ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. మెంతి ఆకులను తినడం వల్ల రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు. కంటి చూపు మెరుగు పడుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. మెంతి ఆకులతో నేరుగా కూర చేయవచ్చు. లేదా మీరు తినే ఆహారంలో కలిపి తినవచ్చు. అలాగే కొత్తిమీర కూడా మనకు ఎంతో మేలు చేస్తుంది. కొత్తిమీర ఆకుల్లో అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్లు ఎ, సిలతోపాటు విటమిన్ కె కూడా మనకు కొత్తిమీర ద్వారా లభిస్తుంది. ఇది గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్తస్రావం అవకుండా ఆపవచ్చు. దీన్ని కూడా నేరుగా తినవచ్చు లేదా కూరల్లో వేసి కూడా తినవచ్చు.

మునగాకు..

మునగాకులను చాలా మంది తినరు. కానీ వీటితోనూ కూర లేదా పప్పు, పచ్చడి వంటివి చేసుకుని తినవచ్చు. లేదా మునగాకుల రసాన్ని తాగవచ్చు. మునగాకులను పోషకాలకు నెలవుగా చెబుతారు. ఈ ఆకుల్లో అనేక రకాల విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. తరచూ మునగాకులను తింటుంటే రోగాల బారిన పడకుండా ఉంటారు. అలాగే గంగవల్లి ఆకులను కూడా తినవచ్చు. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. ఈ ఆకులతో పప్పు చేసుకుని తింటే అద్భుతంగా ఉంటుంది. టమాటాలు వేసి కూడా తినవచ్చు. ఈ ఆకుల్లో ఐరన్, క్యాల్షియం, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కనుక ఈ ఆకులను కూడా తరచూ తింటుండాలి.

తోటకూర..

తోటకూరను చాలా మంది తినేందుకు అంత ఆసక్తిని ప్రదర్శించరు. కానీ తోటకూర మనకు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. తోటకూరలో ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉంటాయి. తోటకూరను చాలా మంది పప్పులో వేస్తారు. తోటకూరను నేరుగా కూడా కూరగా చేసి తినవచ్చు. లేదా రసం తాగవచ్చు. గుమ్మడికాయ ఆకులు కూడా అనేక పోషకాలను కలిగి ఉంటాయి. సాధారణంగా ఈ ఆకులను ఎవరూ తినరు. కానీ ఈ ఆకుల నుంచి రసం తీసి తాగవచ్చు. ఇందులోనూ అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇవి వ్యాధుల నుంచి మనల్ని బయట పడేస్తాయి. ఇలా పలు రకాల ఆకుకూరలను తరచూ తీసుకుంటే ఎంతో ఆరోగ్యంగా ఉంటారు. అనేక రకాల పోషకాలు కూడా లభిస్తాయి.

# కడుపులో మంటగా ఉందా..?

హెల్త్ న్యూస్,10 మార్చి (క్రాంతిన్యూస్ ): జీర్ణ సమస్యలు అనేవి మనకు సహజంగానే తరచూ వస్తుంటాయి. వీటిల్లో ప్రధానమైంది అసిడిటీ సమస్య. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కారం, మసాలాలు ఉండే ఆహారాలను ఎక్కువగా తింటుంటాం కనుక అసిడిటీ వస్తుంటుంది. అలాగే వేళకు భోజనం చేయకపోయినా, అసలు ఆహారం తినకపోయినా, అతిగా ఆహారం తీసుకున్నా, కాఫీ, టీలను, కూల్ డ్రింక్స్‌ను అతిగా తాగినా, మద్యం సేవించినా, పొగ తాగినా.. అసిడిటీ సమస్య ఇబ్బందులకు గురి చేస్తుంది. అయితే అసిడిటీ వస్తే చాలా మంది మెడికల్ షాపుకు వెళ్లి మందులను కొనుగోలు చేసి వాడుతుంటారు. కానీ అసిడిటీ సమస్యకు మందులను వాడడం దీర్ఘకాలంలో చేటు చేస్తుంది. కనుక సహజసిద్ధమైన చిట్కాలతో దీన్ని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. అందుకు గాను మన వంట ఇంట్లో ఉండే పలు పదార్థాలే ఎంతో దోహదం చేస్తాయి.



అల్లం, కలబంద గుజ్జు..

అల్లం మన వంట ఇంట్లో కచ్చితంగా ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. అసిడిటీ సమస్య ఉన్నవారు భోజనానికి ముందు ఒక టీస్పూన్ మోతాదులో అల్లం రసం సేవిస్తుండాలి. ఇది జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. అసిడిటీ, కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలను తగ్గిస్తుంది. అల్లం రసం సేవించకపోయినా నేరుగా చిన్న అల్లం ముక్కను అయినా తినవచ్చు. దీంతో అసిడిటీ తగ్గిపోతుంది. అలాగే కలబంద గుజ్జు కూడా కడుపులో మంట నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. కలబంద జీర్ణాశయం గోడలను ప్రశాంత పరుస్తుంది. దీంతో పొట్టల్లో ఉత్పత్తి అయ్యే ఆమ్లాల శాతం తగ్గుతుంది. ఫలితంగా అసిడిటీ నుంచి బయట పడవచ్చు. భోజనానికి 30 నిమిషాల ముందు కలబంద రసం తాగితే ఫలితం ఉంటుంది.

కమోమిల్ టీ, బేకింగ్ సోడా..

కమోమిల్ టీని తాగుతున్నా కూడా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థపై చల్లని ప్రభావాన్ని చూపిస్తుంది. కనుక రాత్రి నిద్రకు ముందు ఈ టీని సేవించాలి. ఇది జీర్ణ వ్యవస్థను చల్లగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో కడుపులో మంట నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. ఈ టీని సేవించడం వల్ల నిద్ర కూడా చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. మైండ్ రిలాక్స్ అవుతుంది. కడుపులో మంట నుంచి ఉపశమనాన్ని అందించేందుకు బేకింగ్ సోడా కూడా పనిచేస్తుంది. ఇది క్షార స్వభావాన్ని కలిగి ఉంటుంది. కనుక పొట్టలోని ఆమ్లత్వాన్ని తగ్గిస్తుంది. అసిడిటీ ఉన్నవారు ఒక గ్లాస్ నీటిలో అర టీస్పూన్ బేకింగ్ సోడాను కలిపి తాగుతుంటే సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.

యాపిల్ సైడర్ వెనిగర్, సోంపు గింజలు..

యాపిల్ సైడర్ వెనిగర్ కూడా కడుపులో మంటను తగ్గిస్తుంది. ఒక కప్పు గోరు వెచ్చని నీటిలో పావు టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌ను కలిపి తాగుతుంటే అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే ఇది కొందరిలో మాత్రం వ్యతిరేకంగా పనిచేస్తుంది. అంటే దీన్ని తాగితే కడుపులో మంట ఇంకా పెరిగే చాన్స్ ఉంటుంది. కనుక ఇలాంటి సమస్య ఉన్నవారు యాపిల్ సైడర్ వెనిగర్‌ను తాగకూడదు. అవసరం అయితే డాక్టర్‌ను కలిసి సలహా తీసుకోవడం మంచిది. అలాగే అసిడిటీ నుంచి ఉపశమనాన్ని అందించడంలో సోంపు గింజలు కూడా ఎంతో పనిచేస్తాయి. సోంపు గింజలను భోజనం చేసిన అనంతరం నమిలి తినవచ్చు. లేదా సోంపు గింజలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఈ విధంగా పలు చిట్కాలను పాటిస్తే కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

# సీటీ-2025 టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్..
## కోహ్లీ సహా ఆరుగురు ఇండియన్స్‌కు చోటు




స్పోర్ట్స్ న్యూస్,10 మార్చి (క్రాంతిన్యూస్):ఛాంపియన్స్ ట్రోఫీ - 2025 ముగిసింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు.. మిచెల్ శాంట్నర్ నేతృత్వంలోని న్యూజిలాండ్ టీమ్‌ను ఓడించి ట్రోఫీని సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఇవాళ సీటీ-2025 టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌ను ప్రకటించింది. ఈ జట్టులో టీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లీ సహా ఆరుగురు భారత ఆటగాళ్లకు చోటు దక్కింది.

న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్‌కు టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్ కెప్టెన్సీ కట్టబెట్టింది. భారత ఆటగాడు కేఎల్ రాహుల్‌ను వికెట్ కీపర్‌గా ఎంపికచేసింది. న్యూజిలాండ్ ఓపెనర్ రచిన్ రవీంద్ర, అఫ్ఘానిస్థాన్ ఓపెనర్ ఇబ్రహీం జర్దాన్‌లకు ఈ టీమ్‌లో ఓపెనర్లుగా స్థానం కల్పించింది. వన్ డౌన్‌లో విరాట్ కోహ్లీ, సెకండ్ డౌన్‌లో శ్రేయాస్ అయ్యర్ చోటు దక్కించుకున్నారు.

కేఎల్ రాహుల్, న్యూజిలాండ్ ప్లేయర్ గ్లెన్ ఫిలిప్స్, అఫ్ఘానిస్థాన్ ప్లేయర్ అజ్మతుల్లా ఒమర్‌జాయ్, కెప్టెన్ మిచెల్ శాంట్నర్‌లను మిడిల్ ఆర్డర్‌లో ఉంచింది. బౌలర్లుగా మహ్మద్ షమీ, మ్యాట్ హెన్రీ, వరుణ్ చక్రవర్తిలకు చోటు కల్పించింది. భారత్‌కే చెందిన మరో బౌలర్ అక్షర్ పటేల్‌ను 12వ ఆటగాడిగా సెలెక్ట్ చేసింది. టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌లోని మొత్తం 12 మంది ఆటగాళ్లలో ఆరుగురు ఇండియన్స్, నలుగురు కివీస్ ఆటగాళ్లు, ఇద్దరు అఫ్ఘానిస్థానీ ప్లేయర్స్ ఉన్నారు.

జట్టు కూర్పు ఇలా..
రచిన్ రవీంద్ర (న్యూజిలాండ్)
ఇబ్రహీం జద్రాన్ (అఫ్ఘానిస్థాన్)
విరాట్ కోహ్లీ (భారత్)
శ్రేయాస్ అయ్యర్ (భారత్)
కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్) (భారత్)
గ్లెన్ ఫిలిప్స్ (న్యూజిలాండ్)
అజ్మతుల్లా ఒమర్‌జాయ్ (అఫ్ఘానిస్థాన్)
మిచెల్ శాంట్నర్ (కెప్టెన్) (న్యూజిలాండ్)
మహ్మద్ షమీ (భారత్)
మ్యాట్ హెన్రీ (న్యూజిలాండ్)
వరుణ్ చక్రవర్తి (భారత్)
అక్షర్ పటేల్ (భారత్) 12వ ఆటగాడు

# అత్యుత్తమ కెప్టెన్‌గా రోహిత్ శర్మ..!
## 73.94 విన్నింగ్ పర్సంటేజ్‌తో టాప్ ప్లేస్‌లో హిట్‌మ్యాన్..!

స్పోర్ట్స్ న్యూస్,10 మార్చి (క్రాంతిన్యూస్ ): భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకరు. హిట్‌మ్యాన్ నాయకత్వంలో టీమిండియా అద్భుత ప్రదర్శన చేస్తున్నది. ఎనిమిది నెలల్లోనే టీమిండియా



రెండో ఐసీసీ టైటిల్‌ను నెగ్గింది. రోహిత్ నాయకత్వంలో భారత జట్టు గతేడాది టీ20 ప్రపంచకప్‌ను గెలిచింది. తాజాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. టోర్నీలో ఐదు వరుస విజయాలతో ట్రోఫీని గెలుచుకుంది. ఈ ట్రోఫీని గెలువడంతో రోహిత్.. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ స్పెషల్ క్లబ్‌లో చేరాడు. భారత్‌కు ఒకటి కంటే ఎక్కువ ఐసీసీ ట్రోఫీలు అందించిన రెండో కెప్టెన్‌గా ఘనత సాధించాడు. ధోనీ కెప్టెన్సీలో టీమిండియా మూడు ఐసీసీ టైటిల్స్‌ను గెలిచింది. సౌరవ్ గంగూలీ, కపిల్ దేవ్ నాయకత్వంలో భారత జట్టు ఒక్కో ఐసీసీ టైటిల్‌ను గెలుచుకుంది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని అందుకున్న మూడో భారత కెప్టెన్ రోహిత్ శర్మ కావడం విశేషం.

రోహిత్ శర్మ ఇటీవల వన్డేల్లో రాణిస్తున్నాడు. చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు ముందు భారత్‌కు శుభారంభం అందించినా.. భారీ ఇన్నింగ్స్‌ను ఆడలేకపోయాడు. కానీ, సరైన సమయంలో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్‌లో రోహిత్ శర్మ 41 బంతుల్లో వన్డేల్లో 58వ హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. రోహిత్-శుభ్‌మన్ గిల్ జోడీ తొలి వికెట్‌కు 105 పరుగులు భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. దాంతో విజయంలో ఈ భాగస్వామ్యం కీలకపాత్ర పోషించింది. రోహిత్ 83 బంతుల్లో ఏడు ఫోర్లు, మూడు సిక్సర్ల సహాయంతో 76 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరుకున్నాడు. భారత్‌కు టైటిల్‌ను అందించడంలో దూకుడుగా ఉడి.. రోహిత్ కీలక పాత్ర పోషించాడు. ఫోర్లు, సిక్సర్లతో కివీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు.

ఐపీఎల్‌తో పాటు అంతర్జాతీయ క్రికెట్ స్థాయిలోనే రోహిత్ కెప్టెన్సీ రికార్డు బాగున్నది. రోహిత్ 142 మ్యాచ్‌ల్లో భారత్‌కు నాయకత్వం వహించాడు. ఇందులో జట్టు 105 మ్యాచ్‌లను గెలిచింది. 33 మ్యాచుల్లో ఓటమిపాలైంది. రోహిత్ విన్నింగ్ పర్సంటేజ్ 73.94శాతంగా ఉన్నది. ఏ కెప్టెన్‌తో పోల్చినా ఇదే అత్యుత్తమం. రోహిత్ తర్వాత రికీ పాంటింగ్ 324 బంతుల్లో ఆస్ట్రేలియాకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. అందులో 220 మ్యాచ్‌లను గెలువగా.. 77 మ్యాచ్‌లు ఓడిపోయింది. అంతర్జాతీయ క్రికెట్‌లో కెప్టెన్‌గా పాంటింగ్ విన్నింగ్ పర్సంటేజ్ 67.90గా ఉన్నది. ఆ తర్వాత స్టీవా నాయకత్వంలో ఆస్ట్రేలియా 163 మ్యాచుల్లో 108 విజయాలు నమోదు చేయగా.. 44 మ్యాచుల్లో ఓడిపోయింది. విజయశాతం 66.25శాతంగా ఉంది. విరాట్ కోహ్లీ నాయకత్వంలో 213 మ్యాచులు భారత్ 137 మ్యాచుల్లో గెలిచింది. 60 మ్యాచుల్లో ఓడగా.. విజయశాతం 64గా నమోదైంది.

# రిటైర్మెంట్ ప్రకటనే తరువాయి అంటూ వార్తలు

స్పోర్ట్స్ న్యూస్,10 మార్చి (క్రాంతిన్యూస్):దాదాపు ఎనిమిదేళ్ల విరామం తర్వాత ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ జరుగగా.. టీమిండియా విజేతగా అవతరించింది. డిఫెండింగ్ చాంపియన్ పాకిస్తాన్ ఒక్క గెలుపు కూడా లేకుండా నిష్క్రమించగా.. భారత్ ఆఖరి వరకు అజేయంగా నిలిచి ట్రోఫీని ముద్దాడింది. దుబాయ్ వేదికగా ఆదివారం నాటి ఫైనల్లో న్యూజిలాండ్‌ను నాలుగు వికెట్ల తేడాతో ఓడించి చాంపియన్‌గా నిలిచింది.

**ఆ నలుగురు.. అప్పుడూ.. ఇప్పుడూ**




ఇక 2017 చాంపియన్స్ ట్రోఫీ నాటి భారత జట్టులో ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రవీంద్ర జడేజా , హార్దిక్ పాండ్యా.. తాజా ఎడిషన్‌లోనూ ఆడారు. ప్రస్తుతం ఈ వన్డే టోర్నమెంట్ గెలిచిన జట్టుకు రోహిత్ కెప్టెన్‌గా ఉండగా.. మిగతా ముగ్గురు అతడితో కలిసి టీమిండియాను విజేతగా నిలపడంలో తమ వంతు పాత్ర పోషించారు. ముఖ్యంగా స్పిన్‌కు అనుకూలించిన దుబాయ్ పిచ్‌పై ఆల్‌రౌండర్ జడ్డూ ప్రభావం చూపాడు. మొత్తంగా ఐదు మ్యాచ్‌లలో పొదుపుగా బౌలింగ్ చేసిన జడ్డూ మొత్తంగా ఐదు వికెట్లు తీశాడు. ప్రత్యర్థి జట్ల బ్యాటర్లపై ఒత్తిడి పెంచుతూ కీలక వికెట్లు కూల్చి టీమిండియాను విజయపథంలో నిలపడంలో కీలకంగా వ్యవహరించాడు.

ఈ టోర్నీలో ఐదు మ్యాచ్‌లలో కలిపి 42 ఓవర్లు బౌలింగ్ చేసిన జడేజా.. 4.35 ఎకానమీ రేటుతో 183 పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు తీశాడు. బంతితోనే కాకుండా.. అవసరమైన వేళ బ్యాట్‌తోనూ జడ్డూ రాణించాడు. ముఖ్యంగా కివీస్‌తో ఫైనల్లో ఫోర్ బాది టీమిండియా విజయాన్ని ఖరారు చేసి.. ఈ టోర్నీని చిరస్మరణీయంగా మార్చుకున్నాడు.

టీమిండియా విజయానంతరం ఈ విషయంపై స్పందించిన జడేజా.. "అనవసరంగా వదంతులు ప్రచారం చేయద్దు.. ధన్యవాదాలు" అంటూ చేతులెత్తి నమస్కరిస్తున్నట్లుగా ఉన్న ఎమోజీతో పాటు సెల్యూట్ చేస్తున్నట్లుగా ఉన్న ఎమోజీని జత చేశాడు.

కాగా ఫైనల్లో జడ్డూ ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి ఆరు బంతుల్లో ఒక ఫోర్ సాయంతో తొమ్మిది పరుగులతో అజేయంగా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

ఇదిలా ఉంటే.. సెమీ ఫైనల్లో టీమిండియా చేతిలో ఆస్ట్రేలియా ఓడిపోయిన తర్వాత స్టీవ్ స్మిత్ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే.

అంతకంటే ముందు కోహ్లి అతడిని ఆలింగనం చేసుకోగా.. అధికారిక ప్రకటన కంటే ముందే స్మిత్ కోహ్లికి ఈ విషయం చెప్పాడని వార్తలు వచ్చాయి. జడ్డూ విషయంలో కూడా ఇలాగే జరుగుతుందని భావించిన వాళ్లకు తాజాగా అతడి పోస్టుతో స్పష్టతవచ్చింది.

# అదరగొట్టిన భారత బాక్సర్లు

స్పోర్ట్స్ న్యూస్,10 మార్చి (క్రాంతిన్యూస్ ):ఇండియన్ ప్రొ బాక్సింగ్ లీగ్ లో భాగంగా వరల్డ్ చాంపియన్స్‌తో పోటీలో భారత బాక్సర్లు అదరగొట్టారు. రానా దగ్గుబాటి బాక్సింగ్ బే- ఆంటొని పెట్టిస్ ఏపీఎఫ్‌సీల మధ్య జరుగుతున్న బాక్సింగ్ పోటీల్లో అక్షయ్ చహల్- సబరి జయశంకర్ సత్తా చాటారు.



హైదరాబాద్ వేదికగా ప్రపంచ చాంపియన్లు అయిన లూయిస్ ఫెలిషియానో, సెర్గియో పెట్టిస్‌లపై అద్భుత విజయం సాధించి.. ప్రొఫెషనల్ బాక్సింగ్‌కు భారత్ సిద్ధంగా ఉందనే సంకేతాలు ఇచ్చారు.

అక్షయ్-సబరి అద్భుత పోరాటం కారణంగా టీమిండియా- టీమ్ అమెరికా మధ్య సాగిన పోరు 2-2తో డ్రాగా ముగిసింది. ఈ సందర్భంగా మాజీ యూఎఫ్‌సీ లైట్ వెయిట్ ఛాంపియన్ ఆంటోని పెట్టిస్ మాట్లాడుతూ.. IPBL ప్రపంచంలోని అతిపెద్ద బాక్సింగ్ లీగ్‌లలో ఒకటిగా ఎదుగుతుందనడంలో సందేహం లేదు.

అ?గ్రశ్రేణి బాక్సర్లను ఇక్కడికి తీసుకువచ్చేందుకు నేను కట్టుబడి ఉన్నాను. ఇండియాలో ఈ పోటీలను మరింత విస్తృతం చేయాలనే సంకల్పంతో ఉన్నాం" అని తెలిపాడు. ఇక రానా దగ్గుబాటి మాట్లాడుతూ.. "హైదరాబాద్ అసమాన హోస్ట్ అని మరోసారి నిరూపితమైంది"అని హర్షం వ్యక్తం చేశాడు.

ఇది కేవలం ఆరంభం మాత్రమేనని.. ఇండియాలోనే బాక్సింగ్ క్యాపిటల్‌గా హైదరాబాద్ ఎదిగేలా తాము ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించాడు. పెట్టిస్ ఈ ఉద్యమానికి మద్దతుగా నిలిచాడని.. అతడి సహకారం ఇలాగే కొనసాగుతుందని రానా ఆశాభావం వ్యక్తం చేశాడు.

# 'రాజాసాబ్'లో నాది ఆ పాత్ర కాదు.. క్లారిటీ ఇచ్చిన నిధి అగర్వాల్


మూవీ న్యూస్,10 మార్చి (క్రాంతిన్యూస్ ):ఇద్దరు అగ్ర హీరోల సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు నటి నిధి అగర్వాల్ . టాలీవుడ్ స్టార్ హీరోలు పవన్ కల్యాణ్, ప్రభాస్‌ల సరసన భారీ ప్రాజెక్ట్‌లతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. తాజాగా ఆమె ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'రాజాసాబ్'లో తన పాత్ర గురించి వివరించారు. అలాగే పవన్‌తో కలిసి నటించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.



"ఇండస్ట్రీకి రావడం కోసమే మోడలింగ్ రంగంలోకి వెళ్లాను. సినీ నేపథ్యం లేకపోవడంతో మోడలింగ్ ద్వారా ఇండస్ట్రీకి వచ్చాను. ప్రస్తుతం టాలీవుడ్‌లో చేస్తోన్న రెండూ భారీ ప్రాజెక్ట్‌లే. పవన్ కల్యాణ్ 'హరి హర వీరమల్లు' పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రానుంది. ఈ సినిమా కోసం నేను రెండున్నర నెలలు గుర్రపుస్వారీ నేర్చుకున్నాను. భరతనాట్యం, కథక్‌లోనూ శిక్షణ తీసుకున్నాను. పవన్‌తో కలిసి నటించడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఆయన గొప్ప మేధావి. సాహిత్యంపై పట్టు ఉంది. ఆయన ధైర్యాన్ని అభినందించాలి. డిప్యూటీ సీఎం కాకముందు నుంచే ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. ఆ తర్వాత ఆయన ఎన్నికల సమయంలో బిజీగా ఉండడంతో కొన్ని రోజులు చిత్రీకరణ వాయిదా వేశాం. డిప్యూటీ సీఎం అయ్యాక మళ్లీ షూటింగ్‌లో పాల్గొన్నారు. అప్పటికీ, ఇప్పటికీ అలానే ఉన్నారు. కొంచెం కూడా మార్పులేదు" అన్నారు.

ఇక ప్రభాస్ 'రాజా సాబ్' గురించి మాట్లాడుతూ.. "హారర్ కామెడీ నేపథ్యంలో రానున్న ఈ చిత్రంలో నేను దెయ్యం పాత్ర పోషించడం లేదని స్పష్టం చేస్తున్నాను. వినోదాత్మకంగా సాగే ఈ సినిమాలో నా పాత్ర అందరినీ ఆశ్చర్యపరిచేలా ఉంటుంది. ప్రభాస్ ఎప్పుడూ నవ్విస్తూ ఉంటారు. సెట్‌లో అందరితో సరదాగా ఉంటారు" అని చెప్పారు.

# శ్రీదేవి చివరి చిత్రం సీక్వెల్‌లో ఖుషీ : బోనీకపూర్



మూవీ న్యూస్,10 మార్చి (క్రాంతిన్యూస్ ):దివంగత నటి శ్రీదేవి చిన్న కుమార్తెగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు ఖుషీ కపూర్ . తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడామె తన తల్లి చివరి చిత్రం సీక్వెల్‌లో నటించేందుకు సిద్ధమవుతున్నారు. ఐఫా వేడుకలో బోనీ కపూర్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఎన్నో గొప్ప చిత్రాలతో అలరించారు నటి శ్రీదేవి. ఆమె చివరిసారిగా తెరపై కనిపించిన చిత్రం 'మామ్'. ఇప్పుడీ సినిమా సీక్వెల్‌ను ప్లాన్ చేసినట్లు బోనీ వివరించారు.

ఐఫా వేడుకలో తన భార్య శ్రీదేవిని గుర్తుచేసుకున్నారు. తన కుమార్తెల గురించి మాట్లాడారు. వారిద్దరూ తమ తల్లి అడుగుజాడల్లోనే నడుస్తున్నారన్నారు. 'మామ్' సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. "ఖుషీ ఇప్పటివరకూ నటించిన చిత్రాలన్నీ నేను చూశాను. 'ఆర్చీస్', 'లవ్ యాపా'ల్లో అద్భుతంగా నటించింది. ఆమెతో నేను త్వరలోనే సినిమా తీయనున్నాను. అది 'మామ్ 2' కావొచ్చు. ఖుషీ తన తల్లిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకుసాగుతోంది. శ్రీదేవి నటించిన అన్ని భాషల్లోనూ స్టార్‌గా ఎదిగారు. ఇప్పుడు జాన్వీ కపూర్, ఖుషీలు కూడా అలాంటి గుర్తింపు సాధించాలని నేను ఆశిస్తున్నాను" అని చెప్పారు.

ఇక 'మామ్' విషయానికొస్తే.. రవి ఉద్యావర్ దర్శకత్వంలో 2017లో వచ్చిన ఈ సినిమాకు బోనీ కపూర్ నిర్మాతగా వ్యవహరించారు. హిందీతో పాటు తెలుగులోనూ విడుదలైన ఈ చిత్రం విజయాన్ని సొంతం చేసుకుంది. ఇందులో శ్రీదేవి నటనకు మరణానంతరం ఉత్తమ నటి అవార్డు వచ్చింది.

# సెట్‌లో మరింత సెక్యూరిటీని పెంచేసిన జక్కన్న



మూవీ న్యూస్,10 మార్చి (క్రాంతిన్యూస్ ): ప్రస్తుతం సినీ ప్రేక్షకులు అందరు రాజమౌళి-మహేష్ బాబు సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఇటీవల ఒడిశాలో జరిగినట్లు తెలుస్తోంది. ప్రధాన పాత్రధారులు అందరు ఈ షెడ్యూల్‌లో పాల్గొనగా, రాజమౌళి కొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. అయితే సెట్ నుండి ఓ వీడియో లీక్ కావడంతో జక్కన్నతో పాటు చిత్ర బృందం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. లీకేజీ వ్యవహారంపై దర్శకుడు రాజమౌళి, చిత్రయూనిట్ కూడా సీరియస్ గా ఉన్నారట. మరోవైపు రాజమౌళి టీమ్ ఈ వీడియోని నియంత్రించడానికి సైబర్ సెక్యూరిటీ సహాయం తీసుకొని ఆ వీడియో పోస్ట్ చేసిన ఫ్యాన్స్, నెటిజన్ల అకౌంట్స్ చేసేస్తున్నట్టుగా తెలుస్తుంది.దీంతో వీడియో పోస్ట్ చేసిన వాళ్లంతా గగ్గోలు పెడుతున్నారు. ఎందుకు పోస్ట్ చేశామా అని బాధపడుతున్నారు. ఇక వీడియో లీక్ కావడంతో మహేష్ మూవీ టీమ్ మరింత సెక్యూరిటీని పెంచాలని చూస్తున్నారట. సినిమా నుంచి ఎలాంటి లీక్స్ అవ్వకూడదు అని ప్రస్తుతం ఉన్న సెక్యూరిటీని మూడింతలు పెంచుతున్నారని తెలుస్తుంది. ఒరిస్సా అడవుల్లో భారీ సెక్యూరిటీ నడుమ మూవీ టీమ్ తప్ప ఎవరికీ ప్రవేశం లేకుండా దరిదాపుల్లో ఎవరూ ఫోన్స్ వాడకుండా టైట్ సెక్యూరిటీని పెంచాలని రాజమౌళి భావిస్తున్నారట. ప్రస్తుతానికి ఈ సినిమా ఒరిస్సా అడవుల్లో షూటింగ్ జరుగుతుంది.

మహేష్ బాబు - విలన్స్ మధ్య షూట్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది.. ఇక్కడ ఆఫ్రికాలో ఉండే స్పెషల్ బాంబో చెట్లు సెట్స్ వేయిస్తున్నారని కూడా తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుండగా జాన్ అబ్రహం, పృద్విరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇన్నాళ్లు ఇన్‌డోర్ లో మూవీ షూటింగ్ జరిగింది కాబట్టి ఎలాంటి సమస్య లేదు. ఇప్పుడు ఔట్‌డోర్ షూటింగ్ అయ్యే సరికి రాజమౌళి అండ్ టీమ్‌కి అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి..

# 'ఓ బేబీ' తర్వాత మళ్లీ

మూవీ న్యూస్,10 మార్చి (క్రాంతిన్యూస్ ):నటి సమంత.. దర్శకురాలు నందిని రెడ్డి కాంబోలో ఓ సినిమా రూపొందనుంది. ఈ విషయాన్ని నందిని స్వయంగా వెల్లడించారు. ఆమె ఇటీవల బెంగళూరులో జరిగిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'సినిమాలో మహిళలు' అనే అంశంపై చర్చిస్తూ.. పరిశ్రమలోని నటులు, నటీమణులు మధ్య ఉన్న వేతన వ్యత్యాసాలపై స్పందించారు. తమ సినిమాలకు మంచి నిర్మాతలు దొరకాలంటే స్త్రీలు పురుషుల కంటే రెండింతలు తమని తాము నిరూపించుకోవాలని.. ఒక పురుష దర్శకుడు 4ఏళ్లలో సాధించగలిగేది సాధించడానికి ఓ మహిళా దర్శకురాలికి 8ఏళు పడుతోందని.. ఇందులో వేతన వ్యతాసం కూడా ఉందని తెలిపింది. ప్రస్తుతం సమంత తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్‌లో నిర్మిస్తున్న తొలి సినిమా 'మా ఇంటి బంగారం'లో పని చేసిన వారందరికీ లింగ భేదం లేకుండా సమానంగా వేతనాలు ఇచ్చారని.. ఈ విషయాన్ని సామ్ స్వయంగా తనతో పంచుకుందని వెల్లడించింది. ఈ సందర్భంగానే త్వరలో తన తదుపరి చిత్రం కోసం సామ్‌తో చేతులు కలుపుతున్నాని నందిని ప్రకటించారు. అయితే ఇదెప్పుడు మొదలవుతుందన్నది స్పష్టత ఇవ్వలేదు. సమంత.. నందిని కాంబోలో ఇప్పటికే 'జబర్దస్త్', 'ఓ బేబీ' చిత్రాలొచ్చిన సంగతి తెలిసిందే.



# మంచు విష్ణు కన్నప్ప నుంచి ఇంప్రెసివ్‌గా

## లవ్ లిరికల్ వీడియో సాంగ్



మూవీ న్యూస్,10 మార్చి (క్రాంతిన్యూస్ ):టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం కన్నప్ప . ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే కన్నప్ప నుంచి లాంచ్ చేసిన టీజర్‌తోపాటు కీలక పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్లు విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతున్నాయి.

ఇప్పటికే లాంచ్ చేసిన శివ శివ శంకరా సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా ఇవాళ మేకర్స్ పాట లవ్ లిరికల్ సాంగ్ విడుదల చేశారు. హీరోహీరోయిన్ల మధ్య సాగే ఈ పాట మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేయడం పక్కా అని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. ఈ పాటను షాన్, సాహితీ చాగంటి పాడారు.

ఇక శివుడిపై కన్నప్పకున్న భక్తి భావాన్ని ప్రతిబింబించేలా నేటి తరానికి కనెక్ట్ అయ్యేలా సినిమా థీమ్ ఉండబోతుందని శివ శివ శంకరా పాట ఇప్పటికే హింట్ ఇచ్చేసింది. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com